# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా ఏలూరు జిల్లా - మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సెక్రటరీ అనితా ప్రవీణ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతి

లోపలిపేజీలో


సంపుటి:13 | సంచిక:167 | బుధవారం | నవంబర్ 06, 2024 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :10 | వెల:రూ 5/-

published from Vijayawada, Ananthapuramu, Kadapa Circulated at AndhraPradesh & Telangana




జనసైనికులకు జగడాలు జరుగుతున్నాయనా..
ఉపముఖ్యమంత్రి కంటే కంటే
హోమ్ మంత్రికి పవరెక్కువ..
పవన్ కళ్యాణ్ ఆవేదన లో అర్ధ మేమిటో..
కూటమిలోనే వేరు కుంపట్లు ఉన్నాయా...
పోలీసుల నిర్లక్ష్యం కూటమికి కలిసిరాలేదా..
ప్రభుత్వం మారినా పని తీరు మారలేదా..
స్వపక్ష్యం లోనే విపక్ష్యం ఉందా..
ప్రతి పక్ష పార్టీకి వీరే లీకులు ఇస్తున్నారా..
మూడు పార్టీల మధ్య ముచ్చట్లు ఉన్నాయా..
ఆదిలోనే హంసపాదమైతే ..
భవిష్యత్ లో ఇంకెన్ని చూడాలో ...

# ఆయన అంతరార్ధమేమిటో..?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

ఆరుగాలం శ్రమించారు...అనుకున్నది సాధించుకున్నారు..అంతులేని ప్రజాభిమానం చూరగొని ఐదేళ్లు అధికారం అనుభవించిన వారికి అడ్రెస్ గల్లంతు అయ్యేలా కార్యాచరణ చేసి కార్య సిద్దులై గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నారు. కూటమి గా ఏర్పడి కార్యకర్తలలో ఆత్మస్థైర్యాన్ని నింపారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతిపక్ష పార్టీకి కుశాలు కదిలించి వేస్తారు అనుకుంటే ఉపముఖ్యమంత్రి గా ఉండి హోమ్ మంత్రి పనితీరుపై బహిరంగంగా విమర్శ లు చేసే స్థాయికి పరిస్థితి వచ్చిందంటే పరిపాలన యంత్రాంగ ఎలా ఉంది అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్న . రాష్ట్రంలో రోజు రోజుకు మహిళల మీద నేరాలు జరుగుతున్నాయి.బైటికి వచ్చేవి కొన్ని మాత్రమే సమాజానికి తెలియకుండా బైటి ప్రపంచానికి కానరాకుండా ఎన్నో దుస్సంఘటన లు జరుగుతున్నాయి.అయితే ఈ నేరాలు జరగడం ఇప్పుడేమి కొత్త కాకపోయినా ఇటీవల కాలంలో అవి కాస్త పరాకాష్ట కు చేరుకుంటున్నాయి.రంగం ఏదైనా మహిళ ల పట్ల జరుగుతున్న నెరమయ సంఘటన లు సమాజాన్ని బాదిస్తున్నాయి.

అందుకు గల కారణాలు అనేకం కావచ్చు కానీ సమాజ హితం కానీ విదంగా జరగడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మనస్సును గాయపరిచినట్లు ఉంది.అందుకే ఆయన బహిరంగంగా కూటమి ప్రభుత్వం లో భాగమైనప్పటికి తమ ప్రభుత్వ పనితీరుపై కూడా ప్రత్యక్షంగా హెచ్చరికలు జరీచేసారన్నది ఇప్పుడు రాజకేయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడ అసకు సమస్య పోలీసులు పాత్ర.సమాజంలో ప్రతి సంఘటన కు పోలీసులు కీలకంగా వ్యవహరించాల్సిన నైతికత ఉంటుంది.అంటే వారి ప్రమేయం తో జరుగుతున్నాయా అంటే అవునని అనలేని కాదని చెప్పలేని పరిస్థితి.

ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి కానీ అధికార వ్యవస్థ అనేది చాలా కీలకమైనది.ప్రభుత్వాలు మారినా ఆ ప్రభుత్వము లో ఉన్న పెద్దలు తమ పరిపాలన కాలంలో చేసిన మంచి చెడులు బీరీజు వేసుకుంటారు. అయితే ఇక్కడ జనసేనాని వ్యక్తిగత జీవితం ప్రక్కన బెడితే రాజకీయ జీవితాన్ని చాలా మార్పు దిశగా అడుగులు వేస్తున్నారు.ఈ నేపధ్యంలో కూటమి గా ఏర్పడటం ప్రభుత్వం ఏర్పాటు చేయడం లో కీలకం గా వ్యవహరించారు.

మిగతా 2లో

# అది విద్యాలయమా.. కరెన్సీ నిలయమా..?

(రామమోహన్ రెడ్డి, సంపాదకులు)

గురువు అనగా అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానం వైపు నడిపించేవాడు అని అర్థం. వర్తమాన కాలములో గురువు అన్న పదానికి అర్థం లేకుండా పోతుంది. విద్యాలయం అంటే దేవాలయం అని అర్థం. విద్య విచక్షణ ను నేర్పిస్తుంది. జ్ఞానాన్ని అందిస్తుంది. ఆ జ్ఞానం పదిమందికి పంచేలా చేస్తుంది. ఇక విద్య అనగా బోధన, నిర్దిష్ట నైపుణ్యాల అభ్యాసనల సమీకరణం. ఇంకనూ విశాలమైన భావంలో, పరిజ్ఞానాన్ని, ధనాత్మక తీర్పును, జ్ఞానాన్ని ఇవ్వడం. విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశం, సంస్కృతిని వారసత్వాలకు అందిస్తూ సామాజకీయం జేయడం. విద్య అనగా,మానవునిలో దాగివున్న అంతర-జ్ఞానాన్ని వెలికి తీయడం. ప్రకృతి ప్రతి మానవునికీ అంతర-జ్ఞానాన్ని ప్రసాదించింది.దానికి సానబెట్టి వెలికి తీయడమే విద్య పని. విద్యారంగాలనేకం. మానసిక శాస్త్రం, తత్వ శాస్త్రం, కంప్యూటర్ శాస్త్రం, భాషాశాస్త్రం, సామాజిక శాస్త్రం మొదలగునవి.విద్యను బాలల ప్రాథమిక హక్కుగా గుర్తిస్తూ విద్యా హక్కు చట్టం చేశారు.ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల తరహాలో ఇది అమలౌతుంది.

6-14 ఏళ్ల మధ్య వయసు బాలబాలికలం దరూ తప్పనిసరిగా పాఠశాలల్లో చేరి చదువుకునేలా చూస్తూ, వారికి ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల మీద ఉంటుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఈ వయసు పిల్లలు 92 లక్షల మంది పాఠశాల చదువులకు వెలుపలే ఉండిపోతున్నారు.

పాఠశాలల్లో చేరని, లేదా మధ్యలోనే చదువు మానేసిన వీరందరినీ తిరిగి చదువుల బాట పట్టించటం విద్యాహక్కు చట్టం ముఖ్యోద్దేశం. పాఠశాల నిర్వహణ కమిటీ, లేదా స్థానిక ప్రభుత్వం పాఠశాల చదువులకు దూరంగా ఉండిపోతున్న ఆరేళ్లపైబడిన బాలిబాలికలందరినీ గుర్తించి, వారికి తగిన శిక్షణ ఇప్పించి, పాఠశాలలో తగిన తరగతిలో చేర్పించాల్సి ఉంటుంది.

మిగతా 2లో

శ్రీచైతన్య అంటే చిత్తు చిత్తు అయి పోవాల్సిందే ..
కడపలో ఫీజుల పేరుతో దోపిడీ..
పదవతరగతికి హాస్టల్ లో ఉంటే లక్ష..
పుస్తకాల కోసం పుస్తీలు అమ్ముకోవాల్సిందే ..
పూట పూట ఫీజు చెల్లించాల్సిందే ..
నవంబర్ లో మొత్తం ఫీజు చెల్లింపు చేయాల్సిందే..
విద్యా హక్కు చట్టం అమలు ఇదేనా..
పరిశుభ్రత ఉండదు..పిల్లలు కు రోగాలు వచ్చినా దిక్కులేదు...
కేవలం డబ్బే ప్రామాణికం...
జబ్బు చేస్తే అంతే..
విద్యాశాఖ ఉందా..
ఉంటే నిద్రమత్తులో ఉందా. .
లేక కార్పొరేట్ కట్టల మత్తులో ఉందా..
ఇదేనా ప్రభుత్వ లక్ష్యం..

# శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోం



## అనంతలో ప్రొబిషన్ డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్ డిజిపితో పాటు పాల్గొన్న హోంమంత్రి

ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం

శాంతి భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత.. అనంతపురంలో ప్రొబిషన్ డీఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్ లో హోం మంత్రి అనితతో పాటు డీజీపీ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు. . ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీల నుంచి గౌరవ వందనం స్వీకరించారు హోం మంత్రి.. శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన డీఎస్పీలకు పథకాలను ఈ సందర్భంగా అందించారు హోం.అనంతరం అనిత మాట్లాడుతూ.. మహిళలు, చిన్న పిల్లలపై ఆఘాయిత్యాలు పెరుగుతున్నాయన్నారు. .. ఇవాళ నేరస్థులు కూడా పోలీసులకు దొరక్కుండా అప్ డేట్ అవుతున్నారని చెప్పారు.. .. ఈ రోజు మనం అప్పాను కూడా నిర్మించుకోలేని పరిస్థితి ఉందన్నారు.. అయితే, లా అండ్ ఆర్డర్ ను పటిష్ఠం చేయాలని అంటూ మన ముందు చాలా టాస్క్ లు ఉన్నాయని పేర్కొన్నారు. అయినప్పటికీ శాంతి భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

మిగతా 2లో



## సరస్వతి పవర్ భూములను పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్

ప్రజాభూమిప్రతినిధి,మాచర్ల

మోసం చేసి, భయపెట్టి, బాంబులు వేసి సరస్వతి పవర్ కోసం 1324. 93 ఎకరాల భూమిని చెరబట్టారని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి అధికారంలో ఉండగానే దీనికి నాంది పలికిందని చెప్పారు. జిల్లాలోని మాచవరం మండలంలో మాజీ సీఎం జగన్ కు చెందిన సరస్వతి పవర్ కేటాయించిన భూములను నేడు స్వయంగా పవన్ పరిశీలించారు.. ఈ సందర్భంగా అక్కడ భూములు ఇచ్చిన రైతు ల తో ఆయన మాట్లాడారు. అనంతరం పవన్ మాట్లాడుతూ... ఈ భూముల అక్ర మాలపై ఇప్పటికే విచారణ ప్రారంభించా మన్నారు. ఈ భూముల్లో ఏకంగా 150 ఎకరా లకు పైగా అటవీ భూమి ఉంద న్నారు.. ఇక మరో 34ఎకరాలు అసైన్డ్ భూమిని సైతం కబ్జా చేశారన్నారు.. ఇది కాకుండా ఇక్కడ రైతులను మభ్య పెట్టి వారి భూములను సైతం లాక్కున్నారని తెలి పారు.. రైతు పిల్లలకు ఉద్యోగాలు ఇస్తామ ని, భారీగా నష్ట పరిహారం ఇస్తామని వ్యవసాయ భూములను సైతం లాక్కు న్నారని వివరించారు.

మిగతా 2లో

# ఏఐ హబ్‌గా మార్చేందుకు పాలసీల్లో మార్పులు

## ఐటీ, డ్రోన్, సెమీ కండక్టర్ పాలసీపై సీఎం చంద్రబాబు సమీక్ష..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక రంగంలో మార్పులు రావాలని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీని ఏఐకి హబ్‌గా మార్చాలనే ఉద్దేశంతో పలు పాలసీల్లో మార్పులు తీసుకువస్తున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఐటీ, డ్రోన్, సెమీ కండక్టర్ పాలసీపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పనా శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు కూడా హాజరు అయ్యారు. ఏపీలో డ్రోన్ల ఉత్పత్తికి సంబంధిత రంగాల పరిశ్రమల కోసం ఓర్వకల్లులో 300 ఎకరాల భూమిని కేటాయించిన సీఎం.. మొత్తం 35 వేల మందిని డ్రోన్ పైలట్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నైపుణ్యాలను కల్పించాల్సిం



దిగా సూచించారు.అయితే ఇప్పటికే ఏపీ డ్రోన్ కార్పోరేషన్ రాష్ట్రంలో సర్టిఫికేషన్ ఏజెన్సీగా మారేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు ఈ సమీక్షలో సీఎం చంద్రబాబుకు వివరించారు అధికారులు. వివిధ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో సెమీ కండక్టర్ల ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాల్సిందిగా సీఎం ఆదేశం జారీ చేసారు. అలాగే ఈ విధానాలను కేబినెట్ ముందు ఉంచాల్సిందిగా చంద్రబాబు అధికారులకు సూచించారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ర్యాంకింగ్స్ పై దృష్టి సారించాలి

## పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష..!

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పాఠశాల, ఇంటర్మీడియట్ విద్య అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఇందులో మెగా డిఎస్సీ నిర్వహణ విధివిధానాలపై చర్చించారు. సాధ్యమైనంత ఎక్కువమంది అభ్యర్థులకు అవకాశం కల్పించాలన్నదే లక్ష్యం. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులకు ఈనెల 11వ తేదీన నిర్వహించే కార్యక్రమంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. పాఠశాలల్లో విద్యాప్రమాణాల మెరుగుపర్చే చర్యల్లో భాగంగా తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ డిసెంబర్ మొదటివారంలో మెగా పిటిఎం జరగనుంది.

వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందే ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలు పూర్తిచేయాలి. రాష్ట్రంలో పాఠశాల విద్యార్థులకు అపార్ ఐడి కార్యక్రమం ఇప్పటివరకు 57.48శాతం పూర్తి కాగా.. సాధ్యమైనంత త్వరగా అపార్ ఐడీ ప్రక్రియ పూర్తిచేయాలన్నారు .

మిగతా 2లో

## ఈ నెల 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు.. నోటిఫికేషన్ విడుదల




2

## వైసీపీ ప్రభుత్వానికి, మీకు ఏంటి తేడా?



కూటమి ప్రభుత్వంపై షర్మిల ఫైర్

2

## మాజీ మంత్రి దాడి శెట్టికి ఎదురు దెబ్బ

జర్నలిస్ట్ కాతా హత్య కేసులో ముందస్తు బెయిల్ నిరాకరించిన హైకోర్టు

ప్రజాభూమి

### సరస్వతి పవర్ భూములను పరిశీలించిన డిప్యూటీ సిఎం

మొదటిపేజీ తరువాయి

భూములు ఇవ్వని వారిపై బాంబులు వేశారని, కత్తులతో దాడులు చేశారన్నారు.భూములిచ్చిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదని, అలాగే ఒక్క రైతుకు నష్టపరిహారం అందలేదని పవన్ చెప్పారు. ఇక ఈ భూములను ఏకంగా జగన్ తాను అధికారంలో ఉండగా 50ఏళ్లకు లీజు తీసుకున్నట్లు జీవో విడుదల చేశారని గుర్తు చేశారు. జగన్ కృష్ణా జలాలను సైతం వదలలేదన్నారు.. అక్రమంగా ఆ నదీ జలాలను తన సిమెంట్ పరిశ్రమ కోసం కేటాయించుకున్నారని మండిపడ్డారు.సిమెంట్ పరిశ్రమ రాలేదు కానీ, ఈ భూముల నుంచి వేలాది టన్నుల సున్నపు రాయి తరలిపోయిందన్నారు.. ఇలా భూకబ్జాకు పాల్పడిన సరస్వతి పవర్ ను వదిలేది లేదన్నారు. దివంగత నేత కోడెల శివప్రసాద్ తన వద్ద ఫర్నీచర్ ఉంచుకున్నందుకు వేధించి బలవన్మరణానికి కారణమైన నేతలే ఈ దుశ్చర్యలకు పాల్పడ్డారని అన్నారు పవన్. ఈ భూబాగోతంలో ఎవరున్నా వదిలే ప్రసక్తి లేదన్నారు.. కేటాయించిన అధికారుల నుంచి దీనిని కబ్జా చేసిన జగన్ తో సహా ఇతరులను చట్టబద్ధంగా శిక్షిస్తామని తెల్చి చెప్పారు పవన్.

## అది విద్యాలయమా..
# కరెన్సీ నిలయమా..?

మొదటిపేజీ తరువాయి

ఏ విద్యార్థికీ పాఠశాలలు అడ్మిషన్‌ను నిరాకరించటానికి వీల్లేదు. ప్రైవేటు పాఠశాలలు సైతం 25% సీట్లను బలహీన, పేద వర్గాలకు కేటాయించాలి.వారి ఖర్చులను ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.నిధులను 55-45 నిష్పత్తిలో కేంద్రం రాష్ట్రాలు భరించాలి. అయితే ఇక్కడ ముఖ్యంగా విద్యాలయాలు అన్నీ కూడా కలుషితం అయ్యాయని చెప్పాలి.కేవలం దనార్జనే ద్యేయంగా పిల్లల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్న పరిణామాలు చోటుచేసుకుంటుంటే గతిలేక పిల్లల చదువు అనే ఒక్కటి కోసం ఎంతో మంది తల్లిదండ్రులు చతికిల బడి చేసేది లేక కార్పొరేట్ స్కూల్ మాయలో పడి కుళ్లి పోతున్నారు. ఇలా ఎందుకు చెప్పవలసి వస్తుందంటే వైఎస్సార్ కడపజిల్లా లో శ్రీచైతన్య విద్యా సంస్థలు ఉన్నాయి.జిల్లా కేంద్రంలో బైపాస్ లో అనేక క్యాంపస్ లు ఉన్నాయి.ఇందులో మగపిల్లలు చదివే k5 అనే బ్రాంచ్ లో పిల్లల జీవితాలతో ఆడుకునే విదంగా సాగుతుంటే పట్టించు కునే నాధుడు కరువయ్యారు.పదవ తరగతి చదవాలంటే అక్షరాల హాస్టల్ ఫీజు తో కలిపి లక్ష చెల్లించాలి. ఆపై పుస్తకాలు యూనిఫామ్ పాకెట్ మని ఇలా ఒక విద్యార్థి ఒక ఏడాది చదవాలంటే దాదాపు ఫీజులు అన్నీ కలిపి లక్ష దాటి అపై ఓ ముప్పై వేలు చెల్లించుకోవాలి.మళ్లీ అదికూడా మొదటి నెల నుంచే ఫీజు చెల్లించాలి మొత్తం. ఏడాది చివరికి ఉన్నా ఫీజులు మాత్రం మొదటి అర్ధ సంవత్సరం లోపే పూర్తిగా చెల్లించాలి.లేదంటే పిల్లలకు నరకయాతన తప్పదు.పాఠశాలలో చదువు హాస్టల్ లో అన్నము ఎలా ఉన్నా సరే విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ఎలా ఉన్నా సరే బాగుంటే ఓకే లేదంటే ఇంటికి వెళ్ళు ఇంటి నుండి తిరిగి వచ్చావ డబ్బులు తెచ్చావ ఇదే గోల.అంటే అక్కడ విద్యా ప్రమాణాల కంటే డబ్బు కే విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది.ఒక వేల వారు అడిగినంత డబ్బులు చెల్లించక పోతే అవసర మైతే పిల్లలు ను పాఠశాల ప్రాంగణంలో కి రానివ్వని పరిస్థితి. ఈ దుస్థితి చూసి తల్లితండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఒక గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి గత మూడు సంవత్సరాలు గా అదే క్యాంపస్ లో చదువుతున్నాడు.అక్కడ చేరిన మొదటి ఏడాది పర్వాలేదు అని చూపి తర్వాత నుండి వారి వేషాలు మొదలయ్యాయి. పాఠశాల లో చేరిన మొదటి రోజు తీపి మాటలు మొదలవుతాయి.ఆ తరువాత వారి దన దాహం బైటకి వస్తుంది. ఫీజులు చెల్లించలేదని యూనిఫామ్ పేరిట చిత్రహింసలు చేయడం వినాయక చవితి కి ఫీజు,దసరాకు ఫీజు దీపావళి కి ఫీజు అంటే వారు ఎడదయితే చెప్పారో అది మొత్తం చెల్లించాలి. లేదంటే ఆ పిల్లలకు స్కూల్ గేటు నుండి అవమానం మొదలు అవుతుంది. మరి ఇంత జరుగుతుంటే విద్యా హక్కు చట్టం ఏక్కడ అమలవుతున్నట్లు ప్రభుత్వాలు అమలు చేస్తున్న ,తీసుకుంటున్న చర్యలు ఎక్కడ ఫలితాలు ఇస్తున్నట్లు విద్యా శాఖ అధికారులు ఏమి చేస్తున్నట్లు ఇలా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రజా స్వామ్య వ్యవస్థలో ఇంతటి దారుణ సంఘటన చోటుచేసుకుంటుంటే ఆడిగివాడు లేకపోక డమే కారణమా లేక అవినీతి కి అలవాటు పడి ఇలా అవుతుందా అన్నది అర్థం కావడం లేదు .దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారిణి ని వివరణ కోరగా పిర్యాదు ఇస్తే చర్యలు తీసుకుం టామని తెలిపారు.

# ఆయన అంతరార్ధమేమిటో..?

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకుని పాలన సాగిస్తుంటే నాయకుల మధ్య కొరబడిన సఖ్యత కార్యకర్తల మధ్య సమన్వయం లోపించడం లాంటివి నివురుగప్పిన నిప్పులా ఉన్నాయనేది ఆయా పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే గత ఎన్నికల ముందు నుంచి కూడా జనసేనాని మహిళా సంరక్షణ ఆడపిల్లల అఘాయిత్యాలపై అనేక మార్లు పోలీసుల తీరుపై దుమ్మెత్తి పోశారు. అయితే ఇపుడు ఉన్నది తాము అయినప్పటికీ ఇంకా పోలీసులు తీరు మారలేదని ఇలాంటి బహిరంగ విమర్శలు రావడం చూస్తే ఇంతకీ పోలీసులు కూటమి ప్రభుత్వములో ఉన్నారా లేక ఇంకేదయిన అనుకుంటున్నారా అన్నది అర్థం కానీ పరిస్థితి దాపురించింది. మరి ఉపముఖ్యమంత్రి స్వయంగా నే విమర్శలు చేయడం విపక్ష పార్టీలకు బ్రహ్మాస్త్రం ఇచ్చినట్లు కాదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చూడాలి మరి భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉంటుందనేది.

# శాంతి భద్రతల విషయంలో రాజీ పడబోం

మొదటిపేజీ తరువాయి

ప్రతి జిల్లాల్లో సోషల్ మీడియా పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు కోసం ఆలోచిస్తున్నామని చెప్పారు... ఆర్థిక, రాజకీయ, గంజాయి ముసుగులో అనేక ఉన్మాదాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.. పోలీస్ యూనిఫాం వేసుకున్నందుకు గర్వ పడండి.. విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించండి అంటూ ట్రైనింగ్ పూర్తిచేసుకున్న డీఎస్పీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు మాట్లాడుతూ దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ.. రెండూ ఉండాలి అంటూ డ్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీలకు సూచించారు ఏపీ డీజీపీ . త్వరలో అమరావతిలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయబోతున్నాం అన్నారు.. ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డీఎస్పీలు విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహ రించాలని కోరారు.

## పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందించిన హోంమంత్రి



గతంలో రాజకీయంగా నేరాలను ప్రోత్సహించడం వల్లే ఇప్పుడీ పరిస్థితి అంటూ ఆవేదన

ఆంధ్రప్ర దేశ్ లో జరుగుతున్న నేరాల విషయంలో అందరమూ బాధపడుతున్నా మని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. పవన్ కల్యాణ్ బయటపడ్డారు.. మేం పడలేదు.. అంతే తేడా అని చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై స్పందిస్తూ హోంమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయనతో క్లారిటీగా మాట్లాడానని, సోమవారం పవన్ మాట్లాడిన మాటలను పాజిటివ్ గా తీసుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పకడ్బం దీగా అమలు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈమేరకు అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా పోలీసు ఉన్నతాధికా రులతో జరిగిన సమీక్షలో మహిళలపై అఘాయి త్యాలు, గంజాయి వంటి అంశాలపై చర్చించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. నేరాలను నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష జరిపామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో గ్యాంగ్ రేప్ జరగడం బాధాకర మని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. గతంలో రాజకీయంగా నేరాలు ప్రోత్సహించ డమే ఇప్పుడీ పరిస్థితికి కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. నేరస్థులకు వెంటనే శిక్షలు విధించి, అమలు చేయడానికి ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో మాట్లాడతానని అనిత చెప్పారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.జగన్ కు భావప్రకటన స్వేచ్ఛ ఇప్పుడు గుర్తుకు వచ్చినట్లుంది..గత ప్రభుత్వ హయాంలోనూ పోలీసులు ఇబ్బంది పడ్డ విషయం మాత్రం గుర్తులేదని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు.

# వైసీపీ ప్రభుత్వానికి, మీకు ఏంటి తేడా?

### విద్యుత్ చార్జీల అంశంలో షర్మిల విమర్శనాస్త్రాలు
### ప్రజలపై అదనపు భారం మోపుతున్నారని ఆగ్రహం
### మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు పిలుపు

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విద్యుత్ చార్జీల అంశంలో కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యుత్ చార్జీలపై గత ప్రభుత్వ పాపాలకు ప్రాయశ్చిత్తం చేయాల్సిన కూటమి ప్రభుత్వం, ఆ పాపపు పరిహారాన్ని ప్రజల నెత్తినే మోపుతోందని మండిపడ్డారు. రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు, వసూళ్ల విషయంలో తమ తప్పేం లేదని, తమకసలు సంబంధమే లేదని, ఆ భారం తమది కాదని, ప్రజలపైనే ఆ భారం మొత్తం మోపుతున్నారని షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సర్దుబాటు కాదని, ప్రజలకు సర్దుపోటు అని అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన భారీ కరెంట్ షాక్ అని పేర్కొన్నారు. "విద్యుత్ చార్జీల అంశంలో వైసీపీ చేసింది పాపం అయితే, రాష్ట్ర ప్రజలకు టీడీపీ-జనసేన-బీజేపీ ప్రభుత్వం పెడుతున్నది శాపం. గత సర్కారు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో ప్రజలకు ఏమిటి సంబంధం? ప్రభుత్వం ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తే, ఆ అదనపు భారాన్ని ప్రజలపై మోపుతారా? విద్యుత్ కొనుగోళ్ల విషయంలో గత ఐదేళ్లలో వైసీపీ మోపిన భారం రూ.35 వేల కోట్లు అయితే, ఈ ఐదు నెలల్లో కూటమి ప్రభుత్వం మోపిన భారం రూ.18 వేల కోట్లు! వైసీపీకి మీకు తేడా ఏంటి? వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచిందని అన్నారు... కూటమి అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచబోమన్నారు... అవసరమైతే 30 శాతం తగ్గిస్తామని కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు.

ఇచ్చిన హామీకి కట్టుబడి ఉంటే, అదనపు భారాన్ని ప్రజలపై మోపకూడదన్న చిత్తశుద్ధి మీకుంటే వెంటనే ఆ రూ.18 వేల కోట్ల సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి. అదనపు భారం తగ్గించేందుకు నిధులు ఇవ్వాలని మోదీని గల్లా పట్టి అడగండి. ఇకపై ప్రజల నుంచి ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా ఒప్పుకునేది లేదు. ఈ మేరకు కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోంది. ట్రూఅప్ చార్జీల రూపంలో అధిక విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్నందుకు నిరసనగా రేపటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు కాంగ్రెస్ పార్టీ తరఫున పిలుపుని స్తున్నాం" అని షర్మిల ట్వీట్ చేశారు.

### నవంబర్ 25 నుండి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు



న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 25 నుండి ప్రారంభమై డిసెంబర్ 20 వరకు కొనసాగు తాయని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ప్రకటించారు. ఈ సమయంలో పార్లమెంట్ ఉభయసభలు సమావేశపర చాలనే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని కిరణ్ రిజిజు ఎక్స్‌లో పేర్కొన్నారు.భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75వ పూర్తయిన సందర్భంగా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుతోందని, న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ర్యాంకింగ్స్ పై దృష్టి సారించాలి

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ రిపోర్టు కార్డులు అందజేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ ర్యాంకింగ్స్ పై దృష్టి సారించాలి. రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలి. ప్రభుత్వ కళాశాలల్లో పాస్ పర్సంటేజి మెరుగుదలపై దృష్టి సారించాలి. అవసరమైతే వెనుక బడిన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సులు నిర్వహించాలి. ఇంటర్మీడి యట్ ప్రశ్నాపత్రాలను ఎఐ ద్వారా ఎవాల్యుయేషన్ చేసే అంశాన్ని పరిశీలించాలి అని మంత్రి లోకేష్ సూచించారు.



## ముమ్మరంగా టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి,పలాస

కాశీబుగ్గ మున్సిపాలిటీ 11వ వార్డులో మంగళవారము టీడీపీ సభ్యత్వ నమోదు కార్డు కార్యక్రమము జోరుగా సాగింది. 11వ వార్డులో ఇప్పటికే సుమారు 130 టీడీపీ సభ్యత్వ నమోదు జరిగింది. ప్రతి కార్యకర్తకు టీడీపీ సభ్యత్వ నమోదు ప్రముఖ్యత వివరించడము జరుగుతుందని ఇంచార్జ్ చంద్రశేఖర్ త్యాది తెలిపారు. కార్యక్రమములో టీడీపీ నాయకులు లోడగాల కామేశ్వ రరావు రావు, కొవ్వూరి సురేషకుమార్, జన, రాము పండా, రాజేష్, భాస్కర్, దీపు, లోకి పాల్గొన్నారు

## మాజీ మంత్రి దాడి శెట్టికి ఎదురు దెబ్బ

### జర్నలిస్ట్ కాతా హత్య కేసులో ముందస్తు బెయిల్ నిరాకరించిన హైకోర్టు

ప్రజాభూమి తుని




మాజీ మంత్రి తుని మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా ముందస్తు బెయిల్ పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. ఐ దేళ ్ళ కిందట జర్నలిస్ట్ కాతా స త్యనారాయ ణ దారుణంగా హత్యకు గురైయ్యారు. హత్యకు దాడిశెట్టి రాజే... కారణమని కుటుంబ సభ్యులు బోరున విలపించారు.అయితే అప్పట్లో రాజా అధికార పలుకుబడికి తోక ముడిచిన పోలీసులు కేసును నీరుగార్చే యత్నం చేసారన్న అభియోగాలు సైతం ఎదుర్కొన్నారు.కేసులో ఎలాంటి పురోగతి లేకుండా పోయింది.హతుడు సోదరుడు కాతా గోపాల కృష్ణ ఒంటరి పోరాటం చేసాడు.యువగళంలో నారా లోకేష్ దృష్టికి వెళ్ళిందీ కాతా హత్య కేసు.

ఈ కేసును తిరుగదోడి సీబీఐకి అప్పగించాలని కాతా కుటుంబ సభ్యులు కోరుతున్నారు.అయితే ప్రభుత్వం సీఐడీకి బదలాయింపు నకు సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం.ఆది శగా చర్యలు మొదలైయ్యాయని తెలుస్తోంది. హైకోర్టు దాడిశెట్టి ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేసిన నేపధ్యంలో ఈ కేసులో పురోగతి కనిపిస్తోంది.

దాడిశెట్టి మెడకు కాతా హత్య కేసు చుట్టుకోబోతుందని కొన్ని వర్గాలుపేర్కోంటున్నాయి.అన్ని దారులు మూసుకుని పోతే రాజా అరెస్టు అనివా ర్యంగా కనిపిస్తోంది.ఏది ఏమైనా మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా పోలీసు దర్యాప్తు ఎదుర్కొనేవల్సిందేనని న్యాయం వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి

# ఈ నెల 11 నుంచి అసెంబ్లీ సమావేశాలు... నోటిఫికేషన్ విడుదల

### అసెంబ్లీ, మండలి సమావేశాలకు నోటిఫి కేషన్ జారీ చేసిన గవర్నర్
### ఈ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్ట నున్న కూటమి ప్రభుత్వం
### పలు చట్ట సవరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

అసెంబ్లీ సమావేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నేడు ఏపీ అసెంబ్లీ, శాసనమండలి సమావేశాల నోటిఫికేషన్ జారీ చేశారు. నవంబరు 11 నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు జరగనున్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే బడ్జెట్ ప్రవేశపెట్టనుంది.

అంతేగాకుండా, పలు చట్ట సవరణ బిల్లులు కూడా ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తాత్కాలిక ప్రాతిపదికన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ కాలపరిమితి ఈ నెలాఖరుతో ముగియనుండగా, తాజా అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి స్థాయి బడ్జెట్ తీసుకురా నున్నారు.

## గత ఐదేళ్లలో తప్పులు జరిగిన మాట నిజమే: డీజీపీ

### ప్రస్తుతం వాటిని సరిదిద్దుతు న్నామని ద్వారకా తిరుమల రావు వెల్లడి
### అనంతపురంలో మీడియా సమావేశం



ప్రజాభూమిప్రతినిధి,అనంతపురం

ఆంధ్రప్రదేశ్ లో గత ఐదేళ్లలో కొన్ని తప్పులు జరిగిన మాట వాస్తవమేనని డీజీపీ ద్వారకా తిరుమలరావు పేర్కొ న్నారు. సోమవారం ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై డీజీపీ తాజాగా స్పందిం చారు. డిప్యూటీ సీఎం వ్యాఖ్యలపై తాను ఎలాంటి కామెంట్ చేయబోనని చెప్పారు. ఈమేరకు మంగళవారం అనంతపురంలో డీజీపీ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మా ట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని పొరపాట్లు, తప్పులు జరిగా యని ఒప్పుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆ తప్పులను సరిదిద్దుకునేం దుకు ప్రయత్నిస్తున్నట్లు వివరిం చారు. మానవ హక్కులు, మహిళలు, చిన్నారుల రక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని డీజీపీ చెప్పారు. పోలీసు వ్యవస్థను ప్రజలకు బాధ్యతా యుతంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నా రు. గత ప్రభుత్వ హయాంలో పోలీసులు కూడా సరిగా విధులు నిర్వహించలేదని, ఓ పార్టీ కార్యాల యంపై దాడి జరిగినా బాధ్యతాయు తంగా వ్యవహరించలేదని డీజీపీ ద్వారకా తిరుమలరావు చెప్పారు. భావప్రకటనా స్వేచ్ఛ వల్ల దాడి జరిగిందని రాసుకున్నారు తప్పితే ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదని వివరించారు. ఐజీ సంజయ్ పై వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరిపిస్తోందని గుర్తుచేశారు. దీనిపై నివేదిక తొలుత జీఏడీకి వెళుతుందని, అక్కడి నుంచి తమకు అందుతుందని చెప్పారు. తప్పు జరిగితే ఎన్ని ఏళ్ల తర్వాతైనా చర్యలు తీసుకునే అవకాశం ఉందని చెబుతూ.. కేరళలో ఓ ఐపీఎస్ కు 20 ఏళ్ల తర్వాత శిక్ష విధించారని డీజీపీ గుర్తుచేశారు.

# జిల్లాను అభివృద్ధి పథంలో పరిగెత్తిస్తాం:ఎంపీ కేశినేని చిన్ని




ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-

ఎన్టీఆర్ జిల్లాను రానున్న రోజుల్లో అభివృద్ధి పథంలో పరిగె త్తించేందుకు అవసరమైన ప్రణాళికలన్నీ సిద్ధం చేశామని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్రాల సమిష్టి సంపూర్ణ సహకా రంతో సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు కూడా వేగవంతం చేస్తామన్నారు. గ్రామీణ రహదారులకు కనెక్టివిటీ పెంచడంతో పాటు రైతులకు ఎంతో ఉపయోగమైన ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహి స్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంచి పౌష్టికాహారం అందించే దిశగా హైజీనిక్ కిచెన్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పలు నియోజకవర్గాల ఎమ్మెల్యే లతో కలిసి ఆయన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేసీనేని శివనాథ్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు గురించి అధికారులను అడిగి తెలుసుకు న్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఎన్టీఆర్ జిల్లాలో ఏ విధంగా అమలు అవుతున్నాయో తెలుసుకోవటమే దిశా కమిటీ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

గత ప్రభుత్వ పాలనలో ఎన్టీఆర్ జిల్లా జల్ జీవన్ మిషన్ పథకం అమలు విషయంలో ఐదో స్థానంలో వుందని, జల్ జీవన్ మిషన్ ద్వారా సోర్స్ ఆఫ్ వాటర్ నుంచి టాప్ కనెక్షన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించేందుకు డీపీ ఆర్ లు రెడీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది జల్ జీవన్ మిషన్ పథకాన్ని ఎన్టీఆర్ జిల్లాలో ముందు స్థానంలో వుండే విధంగా అధికారులతో కలిసి కృషి చేయబోతున్నట్లు ప్రకటించారు. జిల్లాలో వున్న అన్ని పి.హెచ్.సి ల్లో మరిన్ని వైద్య సదుపాయాలు కల్పించి అత్యాధునికంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాల్లో హైజీనిక్ కిచెన్ ఏర్పాటు చేసే విషయంపై చర్చించటం జరిగిందని, త్వరలోనే అధికారి రూపం దాల్చుతుందన్నారు.

# శ్రీ దేశమ్మ దేవాలయ 32వ వార్షికోత్సవం..!



ప్రజా భూమి,చంద్రగిరి:

చంద్రగిరి పీ ఎన్ రోడ్డులోని శ్రీ దేశమ్మ దేవాలయంలో మంగళవారం 32వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో ఉదయం అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం గావించి, పట్టు వస్త్రములు కట్టి, బంగారు ఆభరణములు, సువాసనలు గులిపే పుష్పాలతో అలంకరించి ధూప, దీప, నైవేద్యాలు సమర్పించి, అష్టోత్తరాలు, దేవి ఖడ్గమాల, లలితా సహస్రనామ లతో కుంకుమార్చన నిర్వహించి, కర్పూర హారతులు ఇచ్చి, భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాగూరు చంద్రశేఖర్, మాపాటి నారాయణ, ఆలయ పూజారి భాగ్యలక్ష్మి, భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బలరామన్, పోతన, నటరాజ, నిత్యానందం, బాలకోటి,శాంతమ్మ, నిర్మల, మురళీశ్వరి, శర్వాణి, భువనేశ్వరి, సుశీల, మాధవి, తులసి, రఘురామన్, ఏనుగుల గోపాల్ , కోలా బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయి చిల్డ్రన్స్ డే పోస్ట ర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందుల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు నవంబర్ 10వ తారీకున డివిజన్ స్థాయి డాన్స్ పోటీలకు సంబంధించినటువంటి పోస్టర్ ను మన శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి చేతుల మీదుగా పోస్టర్ లాంచింగ్ చేయడం జరిగింది ..వారితోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు, కందుల రామిరెడ్డి కందుల రోహిత్ రెడ్డి జడ్పీహెచ్ బాయ్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ మునగాల చంద్రశేఖర్ రెడ్డి , గోళ్ళ వరలక్ష్మి ,నారాయణం తులసికి పోస్టురులను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సకల కళల కళాకారుల సాంస్కృతిక సేవా సంఘం ప్రెసిడెంట్ నవీన్ కుమార్ , సెక్రెటరీ వెంకట్ , గాయం నారాయణ రెడ్డి,చింతం నాగరాజు , పలువురు డాన్స్ మాస్టర్లు పోస్టర్ లాంచింగ్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ఇలాంటి కార్యక్రమాలు చాలా ముఖ్యం..ఈ పోటీలలో పాల్గొనడం వలన చిన్నారులలో కాంపిటీటివ్ స్పిరిట్ ఏర్పడుతుందని తెలియజేశారు, ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కళాకారులను అభినందించారు.

## జనసేన కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

### దుశ్శాల్వాతో సత్కరించిన జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గ కార్యాలయానికి మొదటిసారి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ని స్వాగతించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులురావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, పి.ఎల్.పి యాదవ్, పి.నాగార్జున యాదవ్, బెల్లంకొండ రామకృష్ణ, ఐతా సుబ్బిశెట్టి, తిరుపతయ్య, మట్టం శ్రీను, జిల్లా బెల్లంకొండ గోపి, దుగ్గి రామిరెడ్డి, ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు, బొందిలి శివ సింగ్ షఫీ, ఆదిత్య, ఆది నారాయణ, అరుణ్, పిచ్చయ్య, శివ క్రిష్ణ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆక్సిజన్ అవసరమైన వారు ఇండియన్ రెడ్ క్రాస్ సేవలను అందుకోండి

### సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ..

ప్రజాభూమి మార్కాపురం



కంభం మండలంలోని నాగులవరం గ్రామంలో మహిళకు అవసరమైన ఆక్సిజన్ కాన్స్టిట్యూషన్ ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ అవసరానికి ఉపయోగించుకునే విధంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన ఆక్సిజన్ ను డబ్బులు వెచ్చించి కొననవసరం లేకుండా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ నందు ఆక్సిజన్ మిషన్స్ ను అందుబాటులో ఉంచిందని, అవసరమైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్స్ లో వైద్యం చేయించుకొని ఇంటి వద్దనే ఆక్సిజన్ ఉపయోగించుకోవాలనే వారికి డబ్బులు పెట్టి కొననవసరం లేకుండా ఇండియన్ రెడ్ క్రాస్ ఆక్సిజన్ మిషన్ను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవాపదంలో ముందుకు దూసుకెళుతుందని, ప్రతి ఒక్కరూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు సభ్యత్వం తీసుకోవాలని కోరారు

## రైతులు ఫసల్ బీమా యోజనపథకాన్ని సద్వినియోగంచేసుకోండి

### కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకంలో రబీ సీజన్లో రైతులు బీమా కట్టుకుంటేనే నష్టపరిహారం వస్తుంది. రైతులు ఏ పంటకు ఎంత కట్టుకోవాలో ప్రభుత్వము ప్రకటన విడుదల చేసినది. ప్రతి ఒక్క రైతు మీసేవ కేంద్రంలో కానీ సి ఎస్ సి కేంద్రంలో కానీ బీమా నమోదు చేసుకోవచ్చని తెలియజేయుచున్నాను. రైతులు ఇంకా ఏవైనా మరిన్ని వివరములు కావాలంటే మీ సమీప మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి వివరములు తెలుసుకోవచ్చని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యే కందుల కు కృతజ్ఞతలు తెలిపిన వార్డు ప్రజలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని 7వ వార్డులో రామాలయం పక్కన కొన్ని రోజులనుండి బోరు యొక్క మోటారు చెడిపోయి ఆ ప్రాంత ప్రజలు నీటి సమస్యతో బాధపడుతూ మార్కాపురం శాసన సభ్యులైన కందుల నారాయణ రెడ్డి దగ్గరకు వెళ్లి విన్నవించుకుంటే ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆ ప్రాంత ప్రజల కోసం కొత్త మోటార్ పంపించి బిగించడం జరిగినది. ఆ ప్రాంత ప్రజలు కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవార్డు ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో హెూం మంత్రి ఫ్లాప్

-పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబును ప్రశ్నించాలి

-సామూహిక అత్యాచార బాధితులకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం

-శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

ప్రజాభూమి, హిందూపురంటౌన్



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడిందని శ్రీ సత్యసాయి జిల్లా వైకాపా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. శాంతిభద్రతలను పరిరక్షించడంలో హెూంమంత్రి అనిత పూర్తిగా విఫలం చెందారని పేర్కొన్నారు. మంగళవారం చిలమత్తూరు మండలం నల్ల బొమ్మనపల్లి వద్ద దుండగుల చేతిలో సామూహిక అత్యాచారానికి గురైన కుటుంబాన్ని ఉషశ్రీ చరణ్ తో పాటు నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపిక పరామర్శించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం పంపించిన రూ. 10 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలు, ఆడపిల్లలు, చిన్నారులపై లైంగిక వేధింపులు, అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందన్నారు. సంఘటనలు జరిగిన సమయంలో హెూంమంత్రి పొంతన లేని విధంగా వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు గమనిస్తే హెూం మంత్రి ఫెయిల్ అయినట్లేనని, ప్రశ్నిస్తానంటున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దళిత మహిళా మంత్రిని వదిలేసి చంద్రబాబును ప్రశ్నిస్తే బాగుంటుందన్నారు. ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు అధికమైపోయాయని, రాజకీయాలు పక్కన పెట్టి దిశా చట్టాన్ని యధావిధిగా కొనసాగిస్తే ప్రజలు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన తప్పులను క్షమిస్తారన్నారు. కార్యకర్తలకు వైకాపా ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అక్రమ కేసులు, దౌర్జన్యాలకు పాల్పడితే తగిన రీతిలో సమాధానాలు చెబుతామని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కళాశాల ఫీజులకు సంబంధం లేకుండా పరీక్ష ఫీజులు కట్టించుకోవాలి

-ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురంటౌన్



ఇంటర్, డిగ్రీతో పాటు పదవ తరగతి విద్యార్థులకు ఫీజులతో సంబంధం లేకుండా ఆయా కళాశాల, పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల నుంచి పరీక్ష ఫీజులు కట్టించు కోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బిసి కళాశాల వసతి గృహం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ఇంటర్, డిగ్రీతో పాటు పదవ తరగతి విద్యార్థులకు ఫీజులతో సం బంధం లేకుండా పరీక్షా ఫీజులను కట్టించు కోవాలన్నారు. ముఖ్యంగా డిగ్రీ విద్యార్థులకు మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజు కట్టించుకోవడానికి ఈ నెల 6వ తేదీన చివరి తేదీగా ఎస్కే యూనివర్సిటీ అధికారులు తెలుపడం జరిగిందని, అయితే ప్రైవేటు డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు గత సంవత్సరానికి విద్యాదీవెన, ఫీజు రీయంబర్స్ మెంట్ పెండింగ్ ఉండడం వల్ల విద్యార్థులు ఆ ఫీజులు కళాశాలలకు చెల్లించలేదని తెలిపారు. డిగ్రీ కళాశాల యాజమాన్యం పెండింగ్ లో ఉన్న ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటామని లేదా పరీక్ష ఫీజు కట్టించుకోమని తెగేసి విద్యార్థులకు చెబుతున్నారని, గత ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయలేదని, కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంలో గెలిచిన వెంటనే బకాయి ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేస్తామని చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు విడుదల చేయలేదని పేర్కొన్నారు. దాని మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని, అదే విధంగా యూనివర్సిటీ అధికారులు స్పందించి పరీక్ష ఫీజులు సందర్భంగా కళాశాల ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న డిగ్రీ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్రశేఖర్, ఆఫ్రిద్, హుస్సేన్, తరణ్, హసేన్, బాబా ఫక్రుద్దీన్, కిరణ్, రంగా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరిపై నాగేంద్రుడు ఆశీస్సులు ఉండాలి...

పాములు కనిపిస్తే హాని చేయకండిజీవీఎంసీ స్నేక్ క్యాచర్లకు సమాచారం ఇవ్వండి...

ప్రజా భూమి గాజువాక



కుటుంబ సమేతంగా నాగేంద్రుడికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి ప్రజలందరిపై నాగేంద్రుడి ఆశీస్సులు ఉండాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు.మంగళవారం నాగుల చవితి సందర్భంగా కుటుంబ సమేతంగా వాసుపల్లి గణేష్ కుమార్ పుట్టలో పాలు వేసి నాగదేవతను ఆరాధించారు. కార్తీక మాసం లో వచ్చే ముఖ్య పండుగలో నాగుల చవితి ముఖ్యమైన ఈ దినమున తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో నాగదేవతను పూజిస్తారని తెలిపారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఇది ఎంతో ఆరాధనీయమైన పర్వదినమన్నారు. తన మాతృమూర్తి అమ్మాజీ, సతీమణి ఉషారాణి, సూర్య, సౌందర్యరాశి దంపతులు, చిన్న కుమారుడు సాకేత్ తో కలిసి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే నగర ప్రజలను నాగదేవత చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

## ఘనంగా నాగుల చవితి పండగ

ప్రజా భూమి గాజువాక



పారిశ్రామిక ప్రాంతం ఈరోజు మంగళవారం నాగల చవితి పండుగ స్థానిక భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వర రావు కుటుంబ సభ్యులతో వార్డు పరిధి షిప్యాడ్ కాలనీలో నాగల చవితి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు నాగేశ్వరరావు మాట్లా డుతూ ప్రకృతి అందులోనూ జంతువులను పూజించడం భారతీయులకు ఆనవాయితీగా వస్తున్న ఆచారమని సమస్త జీవన కోటిలో ఈశ్వరుడు ఉన్నాడని భావన అందరిలో ఉన్నాదని ఈ నేపథ్యంలో పాములను పూజిస్తామని ముఖ్యంగా దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చవితి నాడు నాగేంద్రుడుని పండగను బంధుమిత్ర సపరివార సమేతంగా జరుపుకుంటున్నామన్నారు కుటుంబసభ్యులు పారిశ్రామిక ప్రాంతప్రజలందరూ పాల్గొన్నారు

## మలుగూరులో "పొలం పిలుస్తోంది"



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మండలం మలుగూరు రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూపురం సహాయ వ్యవసాయ సంచాలకులు అల్తాఫ్ అలీ ఖాన్ మాట్లాడుతూ, మొక్కజొన్న, కంది, వరి పంటల సాగు విధానం, ఎరువుల యాజమాన్యం గురించి రైతులతో చర్చించడం జరిగింది. అలాగే మెట్ట భూముల్లో వరి విత్తనాలను వెదజల్లే పద్ధతిలో సాగుచేసిన రైతు తిప్పారెడ్డి పొలాన్ని సందర్శించారు. ఈ రైతు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలను, సూచనలను పాటించడం ద్వారా దాదాపు ఎకరానికి 25 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు తెలియజేశారు. రైతులందరూ ఈ పద్ధతిని పాటించడం వల్ల దమ్ముచేయడానికి, నారుమడి వేసుకోవడానికి, నాటడానికి అయ్యే ఖర్చును తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి మహేష్ నాయక్, మండల వ్యవసాయ అధికారి సురేంద్రనాయక్, రైతు సేవా కేంద్రం సిబ్బంది కృష్ణ యాదవ్, రైతులు పాల్గొన్నారు.

## జంగాలపల్లి పెద్దన్నను పరామర్శించిన సిపిఎం నేతలు



ప్రజాభూమి, హిందూపురంటౌన్

ధర్మవరంకు చెందిన సిపిఎం నాయకులు జంగాల పల్లి పెద్దన్న గత రెండు రోజుల క్రితం ధర్మవరం పట్టణంలో ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదపు తప్పి పడి దవడ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయన్ను ధర్మవరం ప్రభుత్వ అసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు. అక్కడి నుంచి అనంతపురం సర్వజన అసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం బెంగళురులో బన్నర్ గట్ట రోడ్డు, గొట్టి కెరె మెడిక్స్ హాస్పిటల్ తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న జంగాల పల్లి పెద్దన్నను సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ తో పాటు పలువురు సిపిఎం నాయకులు పరామర్శించి, ధైర్యం చెప్పారు. అక్కడి వైద్యులతో చికిత్సల గురించి అడిగి తెలుసుకున్నారు.

## నూతన వదువుకు రూ.5000 బహుమతిగా అందించిన వాసుపల్లి

ప్రజా భూమి గాజువాక:

జీవీఎంసీ 39 వ వార్డుకు చెందిన ఒక పేద వివాహ మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త రూ. 5000లను బహుమతిగా అందజేశారు. గరికిన ధనరాజు అప్పలరాజు దంపతుల ద్వితీయ పుత్రిక దేవి వివాహ వేడుకలకు వాసుపల్లికి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన దేవి వీరబాబు దంపతులను ఆశీర్వచనాలు అందజేస్తూ రూ. 5000 రూపాయలను నగదును సోమవారం ఉదయం ఆశీల మెట్ట కార్యాలయంలో వధువుకు ఇచ్చారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానంలో ఈ నెల 9వ తేదీన జరగనున్న గరికిన ధనరాజు కుమార్తె వేడుకలుకి ఆహ్వాన పత్రిక అందించారన్నారు. నియోజకవర్గంలో తనని ఒక కుటుంబ సభ్యుడిగా భావించి వారి కష్టసుఖాలలో తాను కూడా భాగస్వామ్యం అవ్వడం ఆనందంగా ఉందన్నారు. నూతన వధూవరులుగా ఒక్కటి కాబోతున్న దేవి వీరబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల దాంపత్య జీవితాన్ని ఆ భగవంతుడు అందించాలని ఆకాంక్షించారు. పేదల పాలిట ఆపద్బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందించిన అనేక సంక్షేమ పథకాలు వారిని ఆదుకునేవన్నారు. ఇప్పటికీ వైయస్సార్, వైయస్ జగన్ పేదలకు చేసిన మంచి పనులు వారిని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంచాయన్నారు. అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని తన వంతు సాయంగా నియోజకవర్గ ప్రజలకు కష్టసుఖాల్లో తోడు ఉంటున్నానని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో 30 వార్డ్ వైయస్సార్సీపి యువ నాయకుడు తాడి రవితేజ, వలిశెట్టి లక్ష్మి, చింతకాయల వాసు పాల్గొన్నారు.



ప్రజాభూమి


# నిర్విరామంగా భిక్షా ఏర్పాటు చేయడం ఆదర్శనీయం!

## మణికంఠలకు కోనేరు బుజ్జి 500 రూపాయలు వితరణ!

ప్రజా భూమి, కామవరపుకోట



స్వాములకు బిక్ష ఏర్పాటు చేయటం ఆదర్శనీయమని కోనేరు బుజ్జి( కోనేరు గార్డెన్) అన్నారు. స్వాముల బిక్ష కార్యక్రమం 24 వ రోజు స్థానిక కోనేరు గార్డెన్స్ అండ్ నర్సరీ ఆధ్వర్యంలో వెంకటరామయ్య (బుజ్జయ్య) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గంటా సుధీర్ బాబు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలగా శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో కామవరపుకోట పరిసర ప్రాంతాల్లో మాలాధారణ చేసిన స్వాములు అందరికీ కూడా భిక్ష ఏర్పాటు చేయటం మణికంఠ స్వామి పట్ల ఉన్న భక్తి భావాలను తెలియజేస్తుందన్నారు. బిక్షదాత కోనేరు బుజ్జి 20 మంది మణికంఠ లకు 500 రూపాయల చొప్పున శబరిమల యాత్ర ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు కోటగిరి కిషోర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్య నారాయణ, మద్దిపాటి నాగేశ్వర రాంబాబు, కోనేరు మోహన్, కోటగిరి వేణుబాబు అన్నదాన కమిటీ ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, కామవరపుకోట



స్థానిక గుర్రాల చెరువు వద్ద ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద నాగుల సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన రామదుర్గ కుమారా చార్యులు(దుర్గ బాబు) ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శించుకుని ఆలయం ప్రాంగణంలో ఉన్న పుట్ట వద్ద నాగేంద్ర స్వామి వార్లకు పాలాభిషేకం నిర్వహించారు. దుర్గబాబు శ్రీనివాసచార్యుల ఆధ్వర్యంలో శ్రీ వల్లి దేవసేన సమేత కళ్యాణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు.

# వాలి శుగ్రీవుల గట్టు వద్ద ఈ నెల 19న అఖండ సమారాధన

ప్రజా భూమి, కామవరపుకోట



ప్రసిద్ధిగాంచిన వాలి సుగ్రీవుల గట్టుపై కొలువై ఉన్న తారా అమ్మవారికి కార్తీక మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శతాబ్దాలుగా కార్తీక మంగళవారం రోజుల్లో వాలి సుగ్రీవులకు, తారా దేవి అమ్మవారికి, గరుడమంతుడకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కార్తీక తొలి మంగళవారం రోజున ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతూరు వాలిసుగ్రీవుల ఆలయ కమిటీ తరఫున ఈనెల 19వ తేదీన భక్తులకు అఖండ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు వారు తెలిపారు.

# 104 (సిబ్బంది) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



అరబిందో యాజమాన్యం నుండి రావలసిన బకాయిలను కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకొని 104 (సిబ్బంది ) ఉద్యోగులకు న్యాయం చేయాలని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ధనలక్ష్మి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని 104 సిబ్బంది మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలు గా వేతనాలు ఇవ్వడం లేదని, కుటుంబాలను పోషించటం కోసం చాల కష్టాలను ఎదుర్కోవలసి వస్తుందనివారు వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తదుపరి విధుల్లో చేరిన డ్రైవర్, డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి.యఫ్ తిరిగి చెల్లించాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ట్రెజరర్ బొర్రా. వర ప్రసాద్, డ్రైవర్ గూటల. ఏసురాజు , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో నాగులచవితి పండుగ

ప్రజాభూమి, వి.ఆర్.పురం




నాగులచవితి పండుగను మంగళవారం భక్తి శ్రద్ధలతో మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నాగులచవితి పర్వదినం నీ పురస్కరించుకొని, భక్త జనులు వెకువజామున నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి ఇంటిళ్ల పాది, తమ సమీపంలోని అటవీ ప్రాంతాలకు వెళ్లి అక్కడ నాగేంద్రుని పుట్టల వద్ద శుభ్రంచేసి, పూజలు చేసి, నాగేంద్రునికి ఇష్టమైన చిమ్మి, పాలు, గుడ్లు తదితర వాటిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకునీ, టపాసులు కాల్చి నాగులచవితి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు. నాగుల చవితి అనేది హిందూ ధార్మిక సంప్రదాయంలో ఒక ముఖ్యమైన పండుగగా భావించబడుతుంది, ఈ పండుగను కార్తీక మాసంలో శుక్ల పక్షం చవితి తిథి రోజున జరుపుకుంటారు. నాగుల చవితి పండుగకు సంబంధించిన పౌరాణిక కథలు అనేకం ఉన్నాయి, ప్రముఖంగా సంక్షేప మహాభారతం ప్రకారం యుద్ధం అనంతరం పాండవులు అరణ్యవాసంలో ఉన్నప్పుడు అర్జునుడు జలందరుడి పుత్రుడు అయిన తక్షక సర్ప రాజును సంహరించడంతో, అతని జన్మ సాఫల్యం పొందిందని భావిస్తారు, ఈ నేపథ్యంలో సర్ప దోషం లేకుండా ఉండటానికి నాగుల చవితి రోజు నాగ పూజ చేయాలని పూర్వం నుంచి వస్తున్న ఆచారం. అదేవిధంగా పూర్వం ప్రజలు పుట్టిళ్ల వద్ద సర్పాల ముప్పుతో ఇబ్బందులు పడుతుండగా నాగ పూజ ద్వారా వారిని రక్షించేందుకు నాగ దేవతలు దీవించినట్లు చెబుతారు, ఈ పూజ చేయడం ద్వారా సర్ప దోషాలు తొలగుతాయని, నాగ దేవతా పూజ అనేది హిందూ ధార్మిక ఆచారంలో ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తుంటారు. సర్పాలను పూజించడం వల్ల సర్ప భయాలు తొలగుతాయని, పూర్వ జన్మ పాపాలు లేదా సర్పదోషాల కారణంగా జీవించడానికి నష్టాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి నాగ దేవతా పూజ ద్వారా సర్ప దోషం తొలగుతుందని భక్త జనులు విశ్వసిస్తుంటారు.

# రైతాంగాన్ని వ్యాపారస్తులను ప్రతి ఒక్కరిని స్వామి చల్లగా చూడాలి!

## శాసనసభ్యులు- బాలరాజు

ప్రజా భూమి, కోయ్యాలగూడెం





యావత్ రైతన్న వ్యాపారస్తులను నాగేంద్ర స్వామి వారు చల్లగా చూడాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అన్నారు. కోయ్యాలగూడెం మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ బాల నాగేంద్ర స్వామి ఆలయాన్ని ఆలయ ప్రధాన అర్చకులు ఆహ్వానం మేరకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సందర్శించారు. నేడు నాగుల చవితి సందర్భంగా బాల నాగేంద్ర స్వామి వారికి అభిషేకం చేసి,దుర్గమ్మ తల్లి, శివాల యం, సుబ్రహ్మణ్యం స్వామి ఆలయాలను దర్శించు కొని, పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహింప చేశారు. శాసన సభ్యులకు ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలుకుతూ మేళతా ళాలతో ఆలయ వద్దకు తోడుకొని వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, సంకు మధు, కూచుమంచి శ్రీను,కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆదివాసి గర్జనను జయప్రదం చేయండి:ఆదివాసి జేఏసీ నాయకుల పిలుపు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



ఈనెల 16వ తేదీన బుట్టాయగూడెంలో ఆదివాసీ గర్జన పేరిట చేపట్టిన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి జేఏసీ నేతలు పిలుపునిచ్చారు. మండలంలోని దొరమామిడి పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం దొరమామిడి సర్పంచ్ తెల్లం రాముడు అధ్యక్షతన ఆదివాసి జేఏసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని,, రాష్ట్రవ్యాప్తంగా షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని ఆదివాసి నాయకుల డిమాండ్ చేశారు. ఈనెల 16వ తేదీన బుట్టాయిగూడెం కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్, ఆదివాసి ఐక్య కార్యచరణ కమిటీ, ఆదివాసీ సేన, ఆదివాసి మహాసభ, ఆదివాసి కొండరెడ్ల సంఘం, ఆదివాసి యువజన సంఘం, ఆదివాసి రైతు సమాఖ్య, ఆదివాసీ విద్యార్థి పరిషత్ ఆదివాసి నిరుద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి గర్జన భారీ బహిరంగ సభ నిర్ణయించినట్లు చెప్పారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమాలు చట్టం చేసేంతవరకు, ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించేంతవరకు ఈ ప్రభుత్వంపై నిరసన కొనసాగుతుందని, ముఖ్యమంత్రి తన హామీని నిలబెట్టుకోకపోతే ఆదివాసీలు యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాస రావు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంత ఎమ్మెల్యేలందరూ తక్షణం టిఏసి ఏర్పాటు కొరకు కృషి చేయాలని, గవర్నర్ ని కలిసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం వెంటనే చేయాలని కోరాలని అన్నారు. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి తెల్లం లక్ష్మణరావు, ఆదివాసి జేఏసీ నాయకులు సోదెం ముక్కయ్య, సర్పంచులు కుంజా వెంకటేశ్వరరావు, జోడే సత్య దుర్గ ప్రసాద్, మాలసి వెంకన్న బాబు, బన్నే బుచ్చిరాజు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు రవ్వా బసవరాజు, పోడియం కొవ్వాడయ్య, మడకం చలపతిరావు,పూనెం వెంకటేశ్వరరావు, విద్యార్థి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తెల్లం శ్రీనివాసరావు, పూసం శ్రీను, ఆదివాసీ యువజన సంఘం నాయకులు తాటి గోవిందరావు, పండు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నియోజవర్గంలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు

## ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు

ప్రజాభూమి, బుట్టాయగూడెం



పోలవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందని , దీనిని మరింత విజయవంతంగా చేపట్టాలని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. మండలంలోని బుసరాజపల్లి తెలుగు దేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై జరిగిన సమావేశానికి బొరగం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమం గత నెల 26వ నుండి జరుగుతున్నాయని అన్నారు. నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకునే వారి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ సభ్యత్వం తీసుకునేలాగా నాయ కులు వివరించి చెప్పాలని శ్రీనివాసులు సూచించారు. సభ్యత్వం వల్ల ఉపయోగాలు ప్రజలకు వివరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గం పరిశీలకులు అయినపార్తి వెంకటనారాయణ మరియు మండల పార్టీ అధ్యక్షులు గ్రామ కమిటీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

# ఘనంగా కరటం చంద్రన్న వర్థంతి

ప్రజాభూమి, వేలేరుపాడు



విప్లవ ఉద్యమ నేత కరటం చంద్రన్న వర్థంతి ఘనంగా నిర్వహించారు. వేలేరుపాడు మండలం రెడ్డిగూడెంలో మంగళవారం సిపిఐ యంల్ మాస్ లైన్ మండలం కమిటీ ఆధ్వర్యంలో కరటం చంద్రన్న వర్థంతి సభ ఆసి లక్ష్మణ అధ్యక్షుతన నిర్వహించారు. చంద్రన్న స్తూపం వద్ద ఆయన భార్య బ్రహ్మమ్మ కొవ్వొత్తులు వెలిగించి, పూలతో నివాళులు అర్పించారు పార్టీ జిల్లా నాయకుడు సిరికొండ రామారావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో సిరికొండ రామారావు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎందరో వీరులు భారతదేశ విప్ల ఉద్యమం కోసం తమ ప్రాణాల సైతం లెక్కచేయకుండా అనేక పోరాటాలు చేశారని అన్నారు అన్నారు. బూటకపు ఎన్కౌంటర్లలో అనేకమందిని రాజ్యం పొట్టన పెట్టుకుందని, అనేకమంది కేసులతో జైలు పాలయ్యారని, అనారోగ్యాలతో మరణించారని. ఎవరు ఏ విధంగా మరణించిన విప్లవకారుల మరణం హిమాలయాల కంటే ఎత్తైనదని, వారి బాటలో వారి ఆశయ సాధన కోసం మనమంతా కసికట్టుగా పోరాడాలని పిలుపు నిచ్చారు. పార్టీ మండల కార్యదర్శి సోయం చందర్రావు మాట్లాడుతూ ఈనాడు ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు బాధలకు కష్టాలకు కన్నీళ్ళకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని వారిని గద్దించేంతవరకు మనం సమిష్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. పార్టీ మండలనాయకులు ఆశి లక్ష్మయ్య గ్రామ కమిటీ నాయకులు, పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా ఏలూరు జిల్లా

## - మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాససింగ్ సెక్రటరీ అనితా ప్రవీణ్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినతి.

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు జిల్లా ను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ గా తీర్చిదిద్దాలని అందుకు అవసరమైన నీరు, రోడ్డు మరియు రైల్వే కనెక్టివిటీ, వ్యవసాయ ఉత్పత్తులు, మరియు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల స్థాపనకు అన్నివిధాల సానుకూల పరిస్థితులు ఏలూరు జిల్లాలో ఉన్నాయని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కూమార్ ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీణ్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారి కార్యాలయంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మంగళవారం అనిత ప్రవీణ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ ఉత్పత్తుల విలువ గణనీయంగా పెరగడమే కాకుండా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దోహదం చేస్తుందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయంపై ఆధారపడి రైతులు జీవనం సాగిస్తున్న నేపథ్యంలో పరిశ్రమల ఏర్పాటు వలన స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి వీలుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం వలన రైతులు తమ ఉత్పత్తులను స్థానికంగానే విక్రయించుకునే వెసులుబాటు లభించడంతో పాటు గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఏలూరు ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనకు అవసరమైన ప్రోత్సాహకాలు, రాయితీలు, సహాయాన్ని అందించాలని, ఏలూరు జిల్లాను ఫుడ్ ప్రాసెసింగ్ హబ్‌గా మార్చడానికి పూర్తి సహకారం అందించాలని చేసిన విన్నపానికి కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అనిత ప్రవీణ్ సానుకూలంగా స్పందించారు. ఏలూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు చేయడానికి ఆమె హామీ ఇచ్చినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో నాగుల చవితి



ప్రజాభూమి,బుట్టాయగూడెం.

నాగుల చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. నాగుల చవితి సందర్భంగా మంగళవారం భక్తులు పుట్టలో పాలు పోయడం, సుబ్రహ్మణ్యేశ్వర ఆలయ సందర్శనం చేశారు. గ్రామానికి దగ్గరలో ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో సహజంగా వెలసిన పుట్టల వద్ద పూజలు నిర్వహించి, ఆ పుట్టలలో పాలు, గుడ్లు, చలివిడి, చిమిలి వంటి నైవేద్యాలు సమర్పించి, పుట్టలపై నూకలు, వరిపిండి చల్లి మొక్కులు తీర్చుకున్నారు.పుట్ట దగ్గర పూజలు అనంతరం ఆలయ సందర్భంగా చేసుకొని సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మా వేతనాలు చెల్లించండి.

## 104 సిబ్బంది డిమాండ్.

ప్రజాభూమి, వేలేరుపాడు.

గత మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను చెల్లించాలని104 సిబ్బంది డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ డిమాండ్లు పరిష్కరించాలని ఏలూరు జిల్లా 104 సిబ్బంది కోయిధ %ూఎజ మీా ఐతీ వీఖచీ% పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం కె ఎన్ గణేష్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ తమకి 3 నెలలుగా వేతనాలు ఇవ్వులేదని, కుటుంబాలను పోషించటం చాలా కష్టం అవుతుంది అని వాపోయారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలన్నారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ నెంబర్ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని కోరారు. అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలని, డి. యస్సి ద్వారా నియమితులయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో 104 సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మట్ట విజయ్, డ్రైవర్ అనిల్, పాల్గొన్నారు .



# మంత్రి నారాయణని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సత్యప్రభ



ప్రజా భూమి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కాకినాడ టిడిపి కార్యాలయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరు నారాయణని మర్యాద పూర్వకంగా మంగళవారం కలిశారు. ఇటీవల కురిసిన భారీ వరదలకు దెబ్బతిన్న ఏలేశ్వరం మండలంలో ఉన్న అప్పన్నపాలెం వంతెన గురించి మంత్రికి వివరించి,వంతెన పునః నిర్మాణం చేపట్టేలా చర్యలు చేపట్టాలని అలాగే రమణయ్యపేట నుండి జె.అన్నవరం వరకు ఉన్న ఆర్ అండ్ బి రహదారి అభివృద్ధికి కృషి చేయాలని ఆమె మంత్రికి వివరించారు. అంతేకాకుండా నియోజక వర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి నారాయణని ఎమ్మెల్యే సత్య ప్రభ కోరారు.వీలైనంత వేగంగా అప్పన పాలెం బ్రిడ్జి నిర్మాణం రమణయ్యపేట జే అన్నవరం ఆర్ అండ్ బి రహదారులను వీలైనంత వేగంగా చర్యలు చేపట్టేలా చూడాలని,అలాగే నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సత్యప్రభ ఒక ప్రకటనలో తెలిపారు.

# 104 వాహన సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం:



తమ న్యాయమై డిమాండ్లను పరిష్కరించాలని ఏలేశ్వరం 104 సిబ్బంది జే అన్నవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్ శ్రీలక్ష్మికి వినతి పత్రం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈవో) పి స్వర్ణ తేజ మాట్లాడుతూ తమకు గత మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారి అప్పులు పాలై పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. 104 సేవలను ప్రభుత్వమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ద్వారా కేవలము 50 వేలు రూపాయల ఖర్చు తో నిర్వహించి ప్రజా దనము వృధాకాకుండా చూడాలి అని 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్ మరియు డి.ఈ.ఓ కు జి.ఓ 7 ద్వారా వేతనాలు ఇవ్వాలని, అరబిందో యాజమాన్యం అక్రమంగా వసూలు చేసిన పి. యఫ్ తిరిగి చెల్లించాలి అని, 74 మంది సీనియర్ డ్రైవర్లకు స్లాబ్ అమలు చెయ్యాలి అని, డి. యస్సి ద్వారా నియమితులు అయిన సీనియర్ డ్రైవర్ లను కాంట్రాక్టు లో పెట్టాలి అని, ఉద్యోగులకు ఇన్సూరెన్స్ చేయించాలి అని, ఉద్యోగులకు యాజమాన్యం నుండి రావలసిన ఇతర బకాయిలు చెల్లించే విదంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని ఉద్యోగులకు న్యాయం చెయ్యాలి అని తెలిపారు.

ఈ కార్యక్రమం లో 104 ఉద్యోగులు డి.ఇ.ఓ పి స్వర్ణతేజ,డ్రైవర్ పి గోవిందరావు ఉన్నారు.

# పట్టభద్రుల ఓటర్ నమోదు చేసుకుని తమ ఓటును సద్వినియోగపరచుకోండి

**- బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



పట్టభద్రులందరూ శాసన మండలి ఓటు నమోదు చేయించుకోనీ సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఏలేశ్వరం గ్రామీణ ప్రాంత పట్టభద్రుల ఓటరు నమోదు దరఖాస్తులను స్థానిక తహసీల్దార్ ఆర్ వి వెంకటేశ్వరరావు, డి.టి కుశరాజు లకు బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టిం వెంకట రమణ మంగళవారం అందచేసారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రం లో ఎన్డీయే కూటమి అధికారంలో వున్నప్పటికీ ప్రభుత్వ కార్యాలయాలలో మోడీ ఫోటో లేక పోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలలో భారత ప్రధానమంత్రి మోడీ చిత్ర పటాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కి ఆయన విజ్ఞప్తి చేశారు. ఏలేశ్వరం మండలంలోని ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా మోదీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని మండల తహసీల్దార్ వెంకటేశ్వరరావు ని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితిని ఘనంగా నిర్వహించుకున్న భక్తులు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ వెంకటేశ్వర నగర్ లోని శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో నాగల చవితి కార్యక్రమాలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆలయ పురోహితులు పుల్లేటికుర్తి సుబ్రహ్మణ్య శివాచార్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో విశేషంగా శివ పూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా మంగళవారం నాగుల చవితి అంటే నాగదేవతలను ఆరాధించే పండుగ. కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత నాలుగవ రోజు అంటే చతుర్థినాడు నాగుల చవితిని జరుపుకుంటారని . కొంతమంది ఇంట్లో నాగదేవత విగ్రహం పెట్టి పూజలు చేస్తారు. కానీ కొన్ని ప్రదేశాలలో భక్తులు పాము పుట్ట వద్దకు వెళ్లి నైవేద్యం సమర్పించి ఇతర పూజలు చేసి పాలు పోస్తారు. నాగుల చవితి సందర్భంగా మహిళలు ఉపవాసం ఉండి నాగపూజను చేస్తారు. అలాగే ఆలయాల్లోని పుట్ట వద్దకు పాలు పోసి, నైవేద్యం సమర్పిస్తారు. తమ సంతానాన్ని క్షేమంగా ఉండాలని మహిళలు నాగపూజను ఆచరిస్తారు. పాలు, కుంకుడు, పసుపు, విభూతి, బెల్లం, నల్ల నువ్వుల మిశ్రమంతో చేసిన తీపి పదార్థాలతో పాలు బెల్లం, తెల్ల నువ్వులు, ఉడకబెట్టని మిశ్రమంతో తయారు చేసి పుట్టల వద్ద నైవేద్యంగా ఉంచుతారు. అలాగే కొంతమంది గుడ్లను కూడా పుట్ట వద్ద ఉంచుతారు. నాగదేవత పుట్టపై పసుపు, కుంకుమ్మ వేసి పూలు పెడతారు. దీపం వెలిగించి తమతో తెచ్చుకున్న నైవేద్యాన్ని పుట్ట వద్ద ఉంచుతారు. పూజ అనంతరం కొంచెం పుట్ట మన్ను ను తీసుకుని వెళ్తారు మహిళలు. నాగుల చవితి, నాగుల పంచమి రోజు నాగేంద్రుడిని ఆరాధిస్తే సకల రోగాలు తొలగిపోయి ఆరోగ్యంవంతులం అవుతారమని భక్తుల విశ్వాసంతెలియజేశారు.

# 8 గ్రామాల విలీనంతో చేసి కాకినాడ కార్పోరేషన్ కి ఎన్నికలు నిర్వహించాలి

## పురపాలక శాఖ మంత్రి పి.నారాయణకు సిపిఎం వినతి పత్రం.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గత 14 సంవత్సరాలుగా ఎన్నికలు , పాలక వర్గాలు లేని తూరంగి, ఇంద్రపాలెం, చీడిగ, వలసపాకల, వాకలపూడి, రమణయ్యపేట, ఎస్. అచ్యుతాపురం, టీచర్స్ కాలనీలను కాకినాడ కార్పోరేషన్లో వెంటనే విలీనం చేసి కార్పోరేషన్ ఎన్నికలు నిర్వహించాలని ఈరోజు జిల్లా పర్యటనకు వచ్చిన పురపాలక శాఖా మంత్రి పి. నారాయణను సిపిఎం ప్రతినిధి వర్గం చింత పల్లి అజయ్ కుమార్, తటవర్తి సుబ్బారావు, జయప్రకాష్ నారాయణ్ అసోషియే షన్ అద్యక్షులు జోగా అప్పారావులు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లడుతూ ఏ మాత్రం కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే విలీన గ్రామాల సమస్య పై ఒక ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ గ్రామాలకు ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో సమస్యలు రోజూ విలయ తాండవం చేస్తున్నాయనీ తెలియజేశారు. కాకినాడ కార్పోరేషన్ కు 26 నెలలు గడుస్తున్నా కూడా ఎన్నికలు జరపలేదన్నారు. గతంలో 2016 సంవత్సరం టీడీపీ ప్రభుత్వం హయాం లోనే విలీనం చేస్తూ గవర్నర్ నోటిఫికేషన్ ఇచ్చిన విషయాన్ని అజయ్ మంత్రికి గుర్తుచేసారు. అదేవిధంగా గత నెల 24 తేది న కాకినాడ జిల్లాకలెక్టర్ గారు విలీనంపై ప్రిన్సిపాల్ సెక్రటరీకి నివేదిక ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నుండి అధికారికంగా ఏప్రకటనా రాకపోవడం ప్రజల్ని తీవ్ర ఆశ్చర్యానికి గురి చేస్తోంద న్నారు. ప్రభుత్వ ప్రకటన ఇవ్వడం , కార్పోరేషన్ లో విలీనంతో ఈ గ్రామాల్లో ప్రభుత్వం తక్షణం ఎన్నికలు నిర్వహించి ప్రజాపాలనను తీసుకు వచ్చే చర్యలు చేపట్టా లన్నారు. తద్వారా ఆర్థిక సంఘం నిధులు రావటానికి బాటలు వేయాలన్నారు.

# టీ డి ఆర్ బాండ్ల కుంభకోణం పై విచారణ చేపట్టి దోషులను శిక్షించాలి

**-మంత్రి నారాయణ కి వినతిపత్రం అందజేసిన మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్**

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



గత వైసిపి ప్రభుత్వ హయాంలో కాకినాడ నగరంలో జరిగిన టీడీఆర్ బాండ్ల కుంభకోణంపై సమగ్ర విచారణ చేపట్టి దోషులను శిక్షించాలని కాకినాడ నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేసిన మున్సిపల్ శాఖ మంత్రి కాకినాడ జిల్లా ఇన్చార్జ్ పొంగురు నారాయణ కి తెలుగుదేశం పార్టీ నాయకులు గత పాలకులు చేసిన అవినీతిపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లిపూడి వీరు తుమ్మల రమేష్ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో కాకినాడ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి టీడీఆర్ బాండ్ల రూపంలో కాకినాడ కార్పొరేషన్ నిధులను సుమారు 500 కోట్ల రూపాయలు దోచుకున్నాడని, సురేష్ నగర్ నందు మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన భూమిపై టీడీఆర్ బాండ్లు మంజూరు చేసి కోట్ల రూపాయలు దోచుకున్నాడని, అదే విధంగా దుమ్ములపేట ప్రాంతం నందు ఎలక్ట్రికల్ సబ్స్టేషన్ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు చెందిన భూమిపై సుమారు 251 కోట్ల రూపాయల టి.డి.ఆర్. బాండ్లు మంజూరు చేయించి కాకినాడ నగర ప్రజల కష్టార్జితాన్ని ద్వారంపూడి దోచుకున్నాడని అంతే కాకుండా ఇళ్ల స్థలాల భూ సేకరణ మరియు ఫిల్లింగ్ పేరుతో ప్రభుత్వ సొమ్ములను కాజేసాడని, స్మార్ట్ సిటీ నిధులు కార్పొరేషన్ నిధులను ఇష్టానుసార రీతిలో దుర్వినియోగం చేసి దోచుకున్నారని వీటన్నిటిపై సమగ్ర విచారణ చేపట్టి దోషులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గదుల సాయిబాబా, ఒమ్మి బాలాజీ, దండుప్రోలు నాగబాబు, పంతాడి రాజు, మల్లాడి గంగాధరం, ఎండీ ఆన్సర్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ టెట్ కోచింగ్ లో మంచి మార్కులు సాధించిన స్టూడెంట్స్ కి సన్మానం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన టెట్ కోచింగ్ లో 602 మంది మొత్తం స్టూడెంట్స్ ఉండగా 436 మంది క్లాస్ అటెండెన్స్ అయ్యారని అందులో 349 మంది 80% టెట్ పరీక్షల్లో క్వాలిఫై అయ్యారని ప్రిన్సిపల్ చక్రధర్ తెలియజేశారు. 150 మార్కులకు 144.69 మార్కులు సాధించి క్యాంపస్ ఫస్ట్ వచ్చిన దేవిశెట్టి దివ్య ప్రభ ను135.07 మార్కులతో సెకండ్ ప్లేస్ సాధించిన పాఠంశెట్టి సాయి శ్రీ దుర్గ,131.62 మార్కులతో థర్డ్ ప్లేస్ సాధించిన మోట్ పల్లి వివిఎస్ లక్ష్మి లను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెట్ కోచింగ్ హాజరైన విద్యార్థుల్లో 80% క్వాలిఫై అవడం చాలా ఆనందంగా ఉందని ఇదే స్థాయిలో డీఎస్సీలో కూడా క్వాలిఫై అయ్యి ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, నీలం చక్రధర్, గద్దె మారుతి, పడాల బాలాజీ, పుర్రే సూరన్న, కంటే ఉదయ భాస్కర్, సిహెచ్ జోసెఫ్, తోలేటి సూర్యనారాయణ, కే నాగ పండు, జి రఘురామ కృష్ణంరాజు, అడపా తాతాజీ, మంతెన శ్రీ హర్ష పాల్గొన్నారు.

# నాగేంద్రుడికి పుట్టలో పాలు వేసిన భక్తులు

## భక్తిశ్రద్ధలతో పుట్ట దగ్గరే నాగుల చవితి పూజలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది మంగళవారం నాగులచవితి పండుగను భక్తి శ్రద్ధలతో పొలాల్లో ఉన్న పుట్టల దగ్గరికి పిల్లాపాపలతో ఫ్యామిలీ అంతా పుట్టలు దగ్గరికి వెళ్లి నాగేంద్ర స్వామికి పుట్టలో పాలు గుడ్డు తెగ నువ్వు చిమ్మిడి వడపప్పు చలుడి వేసి పూజలు భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకున్నారుఈ నాగులచవితి పర్వదినం నీ పురస్కరించుకొని, భక్త వెకువజామున నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి, కొత్త బట్టలు ధరించి ఇంటిళ్ల పాది, సమీపంలోని పొలాల గట్లపై ఉన్న పుట్టలో దగ్గరకు వెళ్లి అక్కడ నాగేంద్రుని పుట్టల వద్ద శుభ్రంచేసి, పూజలు చేసి, నాగేంద్రునికి ఇష్టమైన చిమ్మి, పాలు, గుడ్లు తది తర వాటిని నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకునీ, టపాసులు కాల్చి నాగులచవితి పండుగను వైభవంగా నిర్వహించుకున్నారు.ఈ పూజ చేయడం ద్వారా సర్ప దోషాలు తొలగుతాయని, నాగ దేవతా పూజ అనేది హిందూ ధార్మిక ఆచారంలో ఎంతో విశిష్టమైనదిగా భక్తులు భావిస్తుంటారు. సర్పాలను పూజించడం వల్ల సర్ప భయాలు తొలగుతాయని, పూర్వజన్మపాపాలు లేదా సర్పదోషాల కారణంగా జీవించడానికి నష్టాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి నాగ దేవతా పూజ ద్వారా సర్ప దోషం తొలగుతుందని భక్తుల యొక్క నమ్మకం. అనంతలక్ష్మి శ్రీనుబాబు రాంబాబు సుబ్బలక్ష్మి సత్యవతి సహస్ర మన్యశ్రీ జయం జస్వంత్ పాల్గొన్నారు

# జిల్లా ఇన్చార్జి మంత్రిగా మొదటిసారి కాకినాడ వచ్చిన మంత్రి నారాయణ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయానికి వచ్చిన మంత్రి నారాయణ కు ఘన స్వాగతం పలికిన కూటమి పార్టీల నేతలు.మంత్రి నారాయణ కు స్వాగతం పలికిన టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు చిన రాజప్ప,ఎమ్మెల్యే లు పంతం నానాజీ,వరుపుల సత్య ప్రభ,ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్,పార్టీ ఇన్చార్జి లు,ముఖ్య నేతలు టీడీపీ, జనసేన,బీజేపీ ముఖ్య నేతలతో సమావేశమైన మంత్రి నారాయణ.జిల్లాలో పార్టీల పరిస్థితి,కూటమి పార్టీ నేతల మధ్య సమన్వయం,ఎమ్మెల్సీ ఎన్నికలు పై సమావేశంలో చర్చ.జిల్లాలో ఎన్నికల కోడ్ ఉండటంతో అధికారిక కార్యక్రమాలు కాకుండా కేవలం పార్టీ కార్యక్రమాలకే తన పర్యటన పరిమితం చేసిన మంత్రి పొంగూరు నారాయణ.

# గుంతలు ఉన్న రోడ్లకు మోక్షం



ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ

గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లు అభివృద్ధి చేయకపోవడంతో ప్రధాన రోడ్లన్నీ పూర్తిగా చిద్రమై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి అత్యంత ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఈ దిశలో కూటమి ప్రభుత్వం గుంతలు పూడ్చడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం హర్షనీయమని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ప్రధాన రహదారులతో పాటు గ్రామాలకు చెందిన లింక్ రోడ్ల పరిస్థితి కూడా అద్వాన్యంగా ఉందని అన్నారు. వర్షం వస్తే గుంతలు ఎంత లోతు ఉందో తెలియక భారీ వాహనాలు ఆయా గుంతలలో దిగబడటంతో విపరీతంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని అన్నారు. ఇప్పటికే ఆయా గుంతలలో పడి పలువురు గాయాల పాలయితే మరికొందరు ప్రాణాలు కూడా కోల్పోయారని అన్నారు. స్థానిక శాసనసభ్యులు పంతం నానాజీ ఇప్పటికే నియోజకవర్గంలో గుంతలు ఉన్న రోడ్ల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 860 కోట్ల తో రోడ్ల మరమ్మతులు చేపట్టి సంక్రాంతి నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లను ఏర్పాటు చేయనుందని అడబాల తెలిపారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటు నమోదు పై అవగాహన

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ




స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటు నమోదుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర శాఖ ఉపాధ్యక్షులు ఏ. సత్యనారాయణ మాట్లాడుతూ 2021 అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి ఎన్నికలు జరిగే ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో ఆధార్ ప్రకారం నివసించే వాళ్ళందరూ పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు. గతంలో ఓటు వేసిన వారు కూడా మరల కొత్తగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఎంబిబిఎస్, అగ్రికల్చరల్ ,లా గ్రాడ్యుయేట్స్, కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీ, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, ఓటర్ ఐడి జిరాక్స్ కాపీ, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నెంబరు దరఖాస్తు తో పాటు జతపరిచి స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో అందజేయాలని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, ప్రసాద్ నాయుడు, కృష్ణంరాజు ,రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజా భూమి కిర్లంపూడి

కిర్లంపూడి మండలం ముక్కోల్లు గ్రామంలో సర్పంచ్ జ్యోతుల రాంబాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో జోకా అమృత మాట్లాడుతూ పంట పాలు పోసుకునే దశలో నీటి ఎద్దడి లేకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయటం జరిగింది. పాలు పోసుకునే దశలో చేనుకు తప్పనిసరిగా ఐదు సెంటీమీటర్ల నీరు తప్పనిసరిగా ఉంచాలని తెలియజేశారు.రైతులు రైతు సేవా కేంద్రాలను మాత్రమే ధాన్యాల్లో విక్రయించాలని కేజీకి 23 రూపాయలు రేటు వరకు కనీస మద్దతు లభిస్తుందని తెలియజేశారు.కావున తమ గ్రామాల్లో గల రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సిబ్బందిని సంప్రదించి కనీస మద్దతులకు ధాన్యం అమ్ముకోవాలని రైతులకు తెలియజేశారు.



## వైసిపి ఇంచార్జి సూర్య ప్రకాష్ పై పరువు నష్టం దావా వేస్తా!

- వారం రోజుల్లో ఆధారాలు బయట పెట్టాలి.
- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఫైర్.

ప్రజాభూమి, రామచంద్రపురం.



తనపై నిరాధార ఆరోపణలు చేసి తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించిన రామచంద్రపురం నియోజవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాశ్ పై పరువు నష్టం దావా, సివిల్, క్రిమినల్ కేసులుపెడతానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రామచంద్రపురంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా గంజాయి బ్యాచ్, రౌడీ బ్యాచ్ అంటూ వ్యక్తిగత దూషణలు చేసిన ప్రకాష్ కి ఇప్పటికే లీగల్ నోటీసులు జారీ చేసామని, చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. తనపై చేసిన నిరాధారమైన నిందలు వేసి కుటుంబ ప్రతిష్టను దెబ్బతీశారన్నారు. ఈ ఆరోపణలకు సంబంధించి వారం రోజుల్లో ఆధారాలు చూపకపోతే చట్టపరంగా న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని అన్నారు. వారం రోజుల్లో రుజువులు చూపించాలని ఈసంధర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ముందస్తు చర్యలు కెళ్తామన్నారు. రాష్ట్రంలో గంజాయి అక్రమ రవాణాను పెంచి పోషించింది వైఎస్సార్సీపీ ప్రభుత్వమని, ముఖ్యంగా యువత పెడదారి పట్టి నేరస్తులుగా మార్చినపాపం వైసిపి దేనినన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపి రౌడీయిజంను పాతాళానికి అణగదొక్కుతున్నామన్నారు. తనకు రాజకీయాల కొత్త ఏమో గానీ సమాజ సేవలో ఎప్పుడూ ముందే ఉంటానన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేసి తనకు, తమ కుటుంబ ప్రతిష్టకు భంగం కలిగించిన సూర్య ప్రకాష్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. యువత ప్రవర్తనలపై వారి తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ వహించి నిత్యం కనిపెట్టాలన్నారు. రాష్ట్రంలో గంజాయిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు కూటమి ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టి నిరంతరం పర్యవేక్షిస్తుందన్నారు. దీనికోసం సబ్ కమిటీని ప్రభుత్వం నియమించడం జరిగిందన్నారు. విద్యాసంస్థలు దేవాలయాలు దగ్గర బ్రాందీ షాపులు ఏర్పాటు చేస్తే ,విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ వెల్లడించారు. శాంతి భద్రతలు పరిరక్షించే క్రమంలో పార్టీలతో సంబంధం లేకుండా నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తప్పుచేసి చట్టం నుంచి తప్పించుకోలేరని మంటూ సుభాష్ ఈసందర్భంగా అన్నారు.

## ఖండాలు దాటిన ప్రేమ.. ఒక్కటైన కోనసీమ అబ్బాయి కెనడా అమ్మాయి

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



ఖండాలు దాటిన ప్రేమ.. ఒక్కటైన కోనసీమ అబ్బాయి కెనడా అమ్మాయి నిజమైన ప్రేమకు రంగు,భాష,దేశంతో సంబంధం లేదని నిరూపించింది. ఈ ప్రేమ జంట గూర్చి వివరాల్లోకి వెళ్తే. కోనసీమ జిల్లా అమలాపురం మండలం ఈదరపల్లికి చెందిన మనోజ్ కుమార్ కెనడాలో బ్యాంక్ మేనేజర్గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అదే దేశానికి చెందిన ట్రేసి రో చే డాన్తో ప్రేమలో పడ్డాడు. ఏడేళు గా ప్రేమించుకుంటున్న వీరు రేపు ఒక్కటవ్వబోతున్నారు. మలికిపురం మండలం దిండిలో తెలుగు సంప్రదాయం ప్రకారం పెళ్లి వేడుక జరగనుంది.

## జిల్లా ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం



డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా మొదటి సారి జిల్లాకు విచ్చేసిన మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకి రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ,రెడ్డి సుబ్రహ్మణ్యం ,బండారు శ్రీనివాస్ ,ఆకుల రామకృష్ణ చిలువూరి సతీష్ రాజుతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

- ఆర్డీఓ ఆర్ కృష్ణ నాయక్

ప్రజా భూమి ధవలేశ్వరం



ధవళేశ్వరం సాండ్ పాయింట్ వద్ద ఇసుకతో కూడి ఎటువంటి బిల్లుల లేని 3 లారీలను గుర్తుంచి వాటిని సీజ్ చెయ్యడం జరిగిందని రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణ నాయక్ తెలిపారు. మంగళ వారం ఉదయం 10 గంటల సమయంలో ధవళేశ్వరం ఇసుక రిచ్ ల ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంలో ఇసుక లోడ్ తో ఉన్న మూడు లారీలను గమనించడం జరిగిందన్నారు. సదరు మూడు లారీల్లో ఎటువంటి ధ్రువపత్రాలు లేకుండా ఇసుక రవాణా చేయడం గమనించడం జరిగిందన్నారు. సదరు లారీ యాజమాన్యం పై విచారణ చేసి సదరు లారీలను సీజ్ చేయవల సినదిగా రాజమహేంద్రవరం సౌత్ డి ఎస్పీ వారికి సూచనలు జారీ చేసియున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక పాలసీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కృష్ణ నాయక్ తెలిపారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఉచితంగా తీసుకొని వెళ్లవచ్చు అని, ఇందుకు సంబంధించి గ్రామ అధికారి ద్వారా పొందిన ధ్రువపత్రాలను అనుసరించి పొందాల్సి ఉంటుందన్నారు.

## రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ – డిస్ట్రిక్ట్ 106 – రెయిన్ బో క్లబ్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ బాలా త్రిపురసుందరి అధ్యక్షతన డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన దీపిక కు హైదరాబాద్ కు చెందిన మోహన్, సహకారంతో నోట్ బుక్స్,కాలేజీ బ్యాగ్, జోన్ చైర్మన్ అలై లక్ష్మి నాగేంద్ర సహకారంతో నెలకు సరిపడే నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా డిస్ట్రిక్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు, గవర్నర్ ఏరియా రెప్రజెంటేటివ్,సతీష్ ,పీఆర్వో సదనాని ప్రెసిడెంట్ బాలా త్రిపురసుందరి,దుర్గ ప్రసాద్ ,శ్రీ బాలా తదితరులు జరిగింది

## సీఎం చంద్రబాబు మాటలు శిరోధార్యం !నా మేలు కోరి సీఎం హిత బోధ చేశారు

### పనితీరు మెరుగుపరుచుకుంటాను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం ఉన్న మేధావని,గ్రేట్ విజనరీ అని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు తగు సూచనలు సలహాలు ఇస్తుంటారని, ఆ క్రమంలో మంచి చెడు చెప్తారని ఆ మాటలను వక్రీకరించి సాక్షి మీడియా,సోషల్ మీడియాలో సీఎం మాటలు, భావాన్ని వక్రీక రించాయని మంత్రి సుభాష్ తెలిపారు. రామచంద్రపురం లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రెండు రోజుల క్రితం తనపై ట్రోల్ చేసిన విషయమై మంత్రి సుభాష్ స్పందించారు. సీఎం చంద్రబాబు మంచి నాయకులను తయారు చేసే అనుభవసాలి అని ఆయన మాటలు శిరసావహించి, ముందుకు దూసుకుపో తామన్నారు. నిత్యం అసత్యాలనే ప్రచారం చేసే సాక్షి మీడియా నన్ను ట్రోల్ చేసి 26 శాతం ఉన్న ఓటర్ నమోదు శాతాన్ని 41 శాతానికి పెరిగేలా ప్రచారం చేసి చేసినందుకు ధన్యవా దములు అని మంత్రి సుభాష్ చమత్కరించారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు జగన్ ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై నిరాధ ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు తమ వ్యక్తిగత విషయాలు సైతం తెలుసుకుని కుటుంబ పెద్దగా వ్యవహరిస్తారన్నారు. జగన్ ఐతే ఎన్నికల ప్రచారానికి వాడుకుని తల్లిని చెల్లిని కూడా దూరం పెట్టారని విమర్శించారు. అలాంటి చౌకబారు రాజకీయాలు కూటమి ప్రభుత్వ నాయకులకు తెలియదని అన్నారు.ఆంధ్ర రాష్ట్రానికి పెద్ద దిక్కుగా ఉండి మమ్మల్ని ముందుకు తీసుకెళ్లడంలో సీఎం పాత్ర ఎంతో ఉందన్నారు. అలాగే రాష్ట్ర ప్రజల బాగోగులు కూడా చూడగలరనే విశ్వాసంతో కూటమి ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో విజయం అందించారన్నారు . మంత్రులు, ఎమ్మెల్యేలు రాష్ట్రవ్యాప్తంగా ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వారికి దిశ నిర్దేశం చేసే పని నిరంతర ప్రక్రియగా సాగుతుంది అన్నారు . సీఎం చంద్రబాబు నాయుడు మాకు తండ్రి లాంటివారని, పిల్లలు ఏవైనా చిన్నపాటి పొరపాట్లు చేస్తే మందలించే బాధ్యత తండ్రికి ఎలా ఉందో మేము ఏమైనా పనిలో వెనుకబడినా పొరపాట్లు చేసినా మందలించే హక్కు చంద్రబాబుకి ఎప్పుడు ఉంటుంది అన్నారు. కూటమి ప్రభుత్వంపై ఎంత విష ప్రచారం చేసినా అవి మాకు దీవెనలుగా వస్తాయని చమత్కరించారు .

పట్టభద్రుల ఓటర్ నమోదు చేసే విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన మాటలను ఎవరో అసూయతో వాయిస్ రికార్డు చేసి బయటకు విడుదల చేయడం సరికాదని మంత్రి సుభాష్ అన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన సలహాలు సూచనలు చిత్తశుద్ధితో అమలు చేసేందుకు నిరంతరం కృషి చేస్తూనే, అయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశించిన మేరకు పనిచేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వ ఆశీస్సులు, రాష్ట్ర ప్రజల దీవెనలు ఉన్నంతకాలం శక్తి వంచన లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి పాలన సాగిస్తానన్నారు. ఎలాంటి రాజకీయం అనుభవం లేని నాకు రాష్ట్ర మంత్రిగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఓట్లు నమోదుపై ద్రాక్షారామంలో అవగాహన!

### ప్రగతి కాలేజీ సాంబశివరావు ఆఫీసులో కూటమి నేతలు సమావేశం. పట్టభద్రులను వడపోసి మరీ నమోదు.

ప్రజాభూమి, రామచంద్రపురం.



త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పలువురు కూటమి నేతలు ఓట్లు నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం ద్రాక్షారామంలో గల ప్రగతి విద్యాసంస్థల అదినేత పెంకేసాంబశివరావు ఆఫీస్ నందు పలువురు కూటమి నేతలతోకూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేకర్ విజయానికి ఎమ్మెల్సీ వోటర్ల నమోదుకు కృషి చేస్తున్న టిడిపి ,జనసేన, బిజెపి నాయకులు రామచంద్రా పురం రూరల్ త్వరలో జరగనున్న ఉమ్మడి తూర్పు ,పశ్చిమ గోదావరిజిల్లాల పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులందరు ఓటు నమోదు చేసుకునేలా స్థానిక నాయకులూ కార్యకర్తకు కృషి చేయాలనీ కోరారు.దీంతో కూటమి నాయకులకు ఓటు నమోదుపై అవగాహన కల్పించారు .ఓటు నమోదుకు గడువు బుదవారం తో ముగుస్తుందని, మండలపరిదిలో గ్రామాల్లో 31 అక్టోబర్ 2021 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారందరు ఓటు నమోదు చేసుకునేలా నాయకులు పట్టభద్రులను ప్రోత్సహించాల న్నారు .ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులుచింతపల్లి వీరభద్రరావు ,పెంకె సాంబశివరావు గా ,ద్రాక్షారామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ ,కొత్తపల్లి శ్రీను ,పితాని వీరభద్రరావు ,జనసేన పార్టీ నాయకులు సంపతి సత్యనారాయణరాయణ మూర్తి, (సంపత్ )పోతాభత్తుల విజయకుమార్ ,గుబ్బల శ్రీనువాసరావు ,అల్లక రాజు ,చవాకులు సత్తిబాబు బిజెపి నాయకులు అకేటి శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు .



## వ్యవసాయం మీద ఆధారపడే మన ప్రాంతానికి వ్యవసాయ మంత్రి

- అచ్చెంనాయుడు ఇంచార్జ్ మంత్రిగా రావడం మన అదృష్టం
- ఎన్డీయే కూటమి సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు





ప్రజా భూమి ప్రతినిధి అమలాపురం

అధికంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న మన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇంచార్జ్ మంత్రిగా రావడం అదృష్టకరం అని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు.అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్డీయే సమావేశానికి హాజరయ్యారు.జిల్లా మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో సత్యానందరావు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసి కార్యకర్తలకు అండగా నిలిచిన ఘనత ఆయనకే దక్కుతుందని అలాంటి వ్యక్తి మన కూటమి నాయకులు,కార్యకర్తలకు అండగా ఉంటారని తెలిపారు.జిల్లాలో కూటమి పార్టీల మధ్య చిన్నచిన్న విభేదాలు ఉన్నా వాటిని పరిష్కరించేందుకు పెద్దలంతా కలిసి కృషి చేయాలని సూచించారు.కూటమి పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థిగా ప్రకటించిన పేరాబత్తుల రాజశేఖర్ విజయానికి కృషి చేయాలని అందుకోసం ముందుగా పట్టభద్రులు ఓటు నమోదు చేయించాలని కేవలం రెండు రోజులు మాత్రమే గడువు ఉందని అన్నారు.నియోజకవర్గానికి సంబంధించి పలు సమస్యలను మంత్రి అచ్చెన్నాయుడు దృష్టికి సత్యానందరావు తీసుకెళ్లారు. అనంతరం ఇంచార్జ్ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ జిల్లా సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.అత్యధికంగా వ్యవసాయం మీద ఆధారపడి జిల్లా రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని,వారి సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.సెంట్రల్ డెల్టా నీరు అందించే కొత్తపేట నియోజకవర్గంలోని లొల్ల లాకుల ఆధునీకరణకు తనవంతు కృషి చేస్తానని అచ్చెంనాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గంటి హరీష్ మధూర్, ఎమ్మెల్యే లు వేగుళ్ల జోగేశ్వరరావు,దాట్ల బుచ్చిబాబు,గిడ్డి సత్యనారాయణ,అయితాబత్తుల ఆనందరావు,దేవ వరప్రసాద్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం,పట్టభద్రుల ఎంఎల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్,జనసేన ఇంచార్జ్ లు బండారు శ్రీనివాస్,వేగుళ్ల లీలా కృష్ణ,కూటమి ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి జగ్గంపేట

తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బుధవారం ప్రమాణస్వీకారం చేయబోతున్న బి ఆర్ నాయుడును తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన టీటీడీ పాలక మండలి సభ్యులు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం టిటిడి పాలకమండలి చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బిఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశామని అదేవిధంగా 8వ తేదీన టిటిడి పాలక మండల సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి ఆయనతోపాటు తిరుమల పవిత్రతకు తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తామని నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల అనీష్ నెహ్రూ, భూపాలపట్నం ప్రసాద్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి పిఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విప్లవ అమరవీరుల ఆశయ సాధన తో భూ పోరాటాలను ముందుకు తీసుకువెళదాం

### ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు

(పెన్పోరాటం) గోకవరం




కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా గోకవరం మండలం శివరాంపట్నం గ్రామంలో ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు మడికి సత్యం, పి డి ఎస్ యు విజృంభణ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పాల్గొని, మాట్లాడుతూ గోదావరి లోయ విప్లవ స్రవంతి నాయకుడు భారత విప్లవోద్యమ నేతల్లో అగ్రగన్యుడైన కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, అత్యవసర పరిస్థితి చీకటి రాజ్యంలో ఎన్కౌంటర్ పేరిట హత్య గావించబడ్డ విప్లవద్యమ ఉపాధ్యాయుడు కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, పి డి యస్ యు నిర్మాత కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య, కామ్రేడ్ రంగవల్లక్క, కామ్రేడ్ చారు మజుందార్, తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ సింగ్, కన్హాయ్ చటార్జి లాంటి భారత విప్లవ నేతలు ఎందరో ఈ నవంబర్ నెలలోనే అమరులయ్యారని ఆయన తెలిపారు. పేదరికంలో విద్యా –, స్త్రీలపై అత్యాచారాల్లో ప్రపంచంలోనే సగటు వెనుకబాటు దేశాల కంటే కూడా మన దేశం ఎలా వెనుకబడి ఉందో ఆధారాలతో సహా వెల్లడిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికల్లో పోటీ చేయడం ,ప్రలోభాలతో ఓట్లు వేయించుకోవడం ఒక్కటే కాదని, ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య ఉన్న అన్ని రకాల అసమానతలు రద్దు చేయడం. సమాన అవకాశాలు అందరికి కల్పించడం. ప్రత్యామ్నాయ నూతన ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణంలో విప్లవశక్తులు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. అలాంటి ప్రజల ఐక్యతను, ప్రజారాజ్యాన్ని కలగంటూ, విప్లవ శక్తులన్నీ ఏకం కావాలని ఆకాంక్షిస్తూ అనునిత్యం పోరాడుతూ నేలరాలుతున్న వీరులను, వీరనారీమణులను గుండెలకు అద్దుకుందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష –కార్యదర్శులు వల్లూరు రాజబాబు, బి. రమేష్, ఏఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు ,పి డి యస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే.సతీష్,పారిశుద్ధ్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొచ్చ ఏసు ,రైతు కూలీ సంఘం నాయకులు రామలింగేశ్వర రావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నారాయణమూర్తి, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, డాన్ శీను, అర్జున, జాన్ ,గ్రామ నాయకులు జిబాబు ,అర్జున్ పాల్గొన్నారు.

ప్రజాభూమి



# మహిళల భద్రతపై అవగాహన

## - ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీలు క్రమశిక్షణ అలవర్చుకోవాలని పలు ఉదాహరణలతో విద్యార్థినీలకు వివరించారు. అనంతరం ఉమ్మని ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ మహిళలు తమ వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ ఉన్నతమైన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి యువ మహిళలు ముందుకు సాగాలని వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చుట్టూ ఉన్నటువంటి పరిస్థితులను అవగాహన చేసుకుని జాగ్రత్తగా సమయస్ఫూర్తి తో నడుచుకొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లేశ్వరమ్మ , కేశమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సోమశిల ముంపు ప్రాంతాలను పరిశీలించిన సోమశిల ప్రాజెక్టు ఎస్సీ, ఈ ఈ, రమణారెడ్డి

ప్రజాభూమి ఒంటిమిట్ట:



మండల పరిధిలోని సోమశిల వెనుక జలాల అయినటువంటి తప్పెట వారి పల్లి,ఇబ్రహీంపేట, వెంకటాయపల్లి గ్రామాలను మంగళవారం నాడు సోమశిల ప్రాజెక్టు ఎస్సీ, రమణారెడ్డి ఈ ఈ రమణారెడ్డి, ఏ ఈ శివ ప్రసాద్ పరిశీలించారు ఈ సందర్భంగ బాధ్యత గ్రామస్తులతో చర్చించారు సోమశిల ప్రాజెక్టులో 70 టీఎంసీలు నిల్వ ఉంచిన గ్రామంలోనికి సోమశిల వెనుక జలాలు రాకుండా ఉండేందుకు సేఫ్టీ వాల్ నిర్మాణం కొరకు వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జీవో 68 ప్రకారం నివాస గృహాలకు కూడా పరిహారం చెల్లించి మమ్మల్ని ఆదుకోవాలని వారు అన్నారు సేఫ్టీ వాల్ నిర్మాణం పై అభ్యంతర వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఈ సమస్యపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి - సీఐ. సురేష్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లి పట్టణంలో రోజు రోజుకూ ట్రాఫిక్ సమస్య అధికమవుతోందని, అందువల్ల పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వేంపల్లి సీఐ సురేష్ రెడ్డి తెలిపారు. స్థానిక పట్టణంలోని కడప రోడ్డులోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవాలయం షాపింగ్ కాంప్లెక్స్ ముందు భాగంలో ఉన్న మట్టిని డోజర్ తో శుభ్రం చేయించారు. వాహనదారులు బైకులు రోడ్డుపై కాకుండా షాపింగ్ కాంప్లెక్స్ ముందు భాగంలో బైకులు పార్కింగ్ చేసేటందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారులు బైకులు ఎక్కడబడితే అక్కడ పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా ఏపి కాపునాడు జిల్లా అధ్యక్షులు రమణ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణంలోని ఏపీ రాష్ట్ర కాపునాడు జిల్లా అధ్యక్షులు కేపి. వెంకట రమణ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం సాయంత్రం వేంపల్లె లో స్నేహితుల మధ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు కడప జిల్లా అధ్యక్షులు వెంకట రమణ పట్టిన రోజు వేడుకలను స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్నేహితులందరూ వెంకట రమణకు కేకు తినిపించారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవాలని పలువురు స్నేహితులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, చిన్నా, కిషోర్, పసుపులేటి బాబు, రామకృష్ణ, హరి, గఫార్, సురేష్, గోపి, మల్లిఖార్జున, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్సీ

ప్రజాభూమి, పులివెందుల

అనంతపురం జిల్లా నుండి కడపకు వెళ్తూ మార్గ మధ్యలో పులివెందుల చేరుకున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి, కడప జిల్లా ఇన్చార్జి సవితమ్మను నియోజకవర్గ ఇన్చార్జ్ , మాజీ ఎమ్మెల్సీబీటెక్ రవి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకట్రామి రెడ్డి,సారెడ్డి గంగాధర్ రెడ్డి, తొండూరు శివ మోహన్ రెడ్డి, అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, కార్యకర్త లతో కలసి మంత్రి సవితమ్మకు ఘన స్వాగతం పలికారు. అనంతరం టిడిపి కార్యాలయం చేరుకు ని, నాయకులతో పలు విషయాలపై చర్చించారు. అనంతరం పులివెందుల నుండి కడప కలెక్టరేట్ లో జరిగే జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశానికి వెళ్లారు.



# మహిళల అత్యాచారాలపై కఠిన శిక్ష అమలు చేయాలి: ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్

ప్రజాభూమి పోరుమామిళ్ల:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తుందో అర్థం కావట్లేదు అత్యాచారం చేస్తున్న వారిపై కఠిన శిక్ష అమలు చేయాలని ఆల్ ఇండియా మానవ హక్కుల సంస్థ ప్రభుత్వాన్ని నిలదీస్తుంది. మంగళవారం పోరుమామిళ్ల కార్యాలయంలోఆంధ్రప్రదేశ్ సంస్థ చీఫ్ గంగన్న మాట్లాడుతూ మొన్న బద్వేల్లో 14 సంవత్సరాల పాపకి జరిగిన ఆగాథ్యం, మరవకముందే తిరుపతిలో మూడున్నర ఏళ్ల పాపపై జరిగిన ఘటన, ఈరోజు పదవ తరగతి అమ్మాయిని ముళ్ళ పొదల్లోకి తీసుకొని పోయి ఇద్దరు చేసిన అఘాయిత్యం, ఒక ఉపాధ్యాయుడు ఐదో తరగతి పాపకు తొడ కొరికి బెదిరించడం. ఏమిటి ప్రభుత్వం ఇన్ని జరుగుతున్న చూస్తూ ఉన్న ఈ ప్రభుత్వాన్ని ఆల్ ఇండియా మానవ హక్కుల సంస్థ




చెప్పుతున్నది ఏందంటే ఇప్పటికైనా ఇలా ఎందుకు జరుగుతున్నాయి. గంజాయి సేవించి ఇలా చేస్తున్నారని కొన్ని ఆధారాలు దొరుకుతున్నాయి కదా? ఇలాంటప్పుడు ప్రభుత్వం కొన్ని చట్టాలు మన ఆంధ్రప్రదేశ్ కోసం ప్రత్యేకంగా తీసుకొని వస్తే బాగుంటుందని మా అభిప్రాయం. హోమ్ మినిస్టర్ మహిళ కావటంతో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై ఏవిధంగా స్పందించాలో హోమ్ మినిస్టర్ తెలుసుకోవాలి. ముఖ్య మంత్రి, ఉప ముఖ్యమంత్రి, హోమ్ మినిస్టర్, ఒక్కసారి ఆలోచించండి ఆంధ్రప్రదేశ్లో ఏ విధంగా ఉందో పరిస్థితి కాబట్టి మా సంస్థనుండి మేము గట్టిగా ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నది ఇలాంటి దుశ్చర్యలు చేసిన వారు ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే కఠిన శిక్ష విధించాలని ఆలిండియా హ్యూమన్ రేట్స్ సభ్యులు చీఫ్ గంగన్న, పబ్లిసిటీ ఆఫీసర్ ఫణి రావు, సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, ఆఫీస్ సెక్రటరీ సుమంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంది అని సంస్థ ప్రతినిధులు ప్రశ్నించారు.

# పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు వెలకట్టలేనివి

## - పారిశుద్ధ కార్మికులకు పిపి కిట్లు పంపిణీ

ప్రజాభూమి పులివెందుల టౌన్




పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు వెలకట్టలేనిది అని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ డా వరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రాముడు లు అన్నారు. మంగళవారం వారు మున్సిపల్ కార్యాలయంలో ది నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఏకోసిస్టమ్(నమస్తే)కార్యక్రమంలో భాగంగా సఫాయి కర్మచారి ,(సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్) కార్మికులకు ప్రత్యేకంగా పి పి ఈ కిట్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులు ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పిపీ కిట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్మికులు ఆరోగ్యంగా ఉండాలంటే పి పి ఈ కిట్స్ ధరించి విధుల్లో పాల్గొనాలని వారికి సూచించారు. సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేసిన అనంతరం పి పి ఈ కిట్స్ ను శుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్,ఖాదర్ బాషా,కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్ర మౌళి, డేనియల్ బాబు, సచివాలయం, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో విశ్వాసం కోల్పోయి,అభాసుపాలయింది

## తొందర్లో మళ్లీ మంచి రోజులు వస్తాయి :ప్రజా దర్బార్ లో ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చ లేక ప్రజా క్షేత్రంలో విశ్వాసం కోల్పోయి ఆరు నెలలలోనే అభాసుపాలయిందని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు.మంగళవారం తన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీ అవినాష్ రెడ్డిని కలిసేందుకు జిల్లా, నియోజకవర్గాల నాయకులు, కర్యకర్తలు ప్రజలుపెద్దసంఖ్యలో తరలివచ్చి వారి సమస్యలను ఆయనకు విన్నవించుకున్నారు. కొంతమంది సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. మరికొందరు పలు పలు సమస్యలను ఆయనకు అర్జీల రూపంలో వినతులను అందజేశారు.ఈ అర్జీలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభు త్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైం దన్నారు. తొందర్లోనే మళ్లీ మనకు మంచి రోజులు వస్తాయని ప్రతి నాయకుడు, కార్యకర్త ధైర్యంగా ఉండాలని ఆయన అన్నారు. ప్రతి నాయకుడికి, కార్యకర్తకు వైకాపా పార్టీ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మన్ రసూల్, షమీ వుల్లా శ్రీరాములు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



స్థానిక పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి పది సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా అర్జీదారుల సమస్యను తెలియజేసి సత్వరం పరిష్కరించాలని కోరారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తనతో నేరుగా మాట్లాడాలని, ప్రజల సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, సమస్యలు పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు రావాలని సంబంధిత అధికారులను ఎంపీ కోరారు.

# వేంపల్లి లో జిల్లా ఇంచార్జ్ మంత్రి కి ఘన స్వాగతం

ప్రజాభూమి, వేంపల్లె





వేంపల్లె పట్టణంలోని పాపాఘ్ని నది నుంచి ఇసుక అక్రమ రవాణా ను అరికట్టాలని రైతులు కడప జిల్లా ఇంచార్జ్ మినిష్టర్ రాష్ట్ర బీసి ఈడబ్ల్యూయస్ సంక్షేమ, మరియు చేనేత, జౌళి శాఖ మాత్యులు. శ్రీమతి యస్. సవిత గారికి వినతిపత్రం అందజేశారు. మంగళవారం ఇంచార్జ్ మంత్రి సవిత పెనుకొండ నుంచి కడప కు వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలోని వేంపల్లి లో ఆమెకు టీడీపీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద మండల కన్వీనర్ రామమునిరెడ్డి, షేక్. షబ్బీర్ ఆధ్వర్యంలో మంత్రి కి ఘనంగా స్వాగతం పలికారు. కడప రోడ్డులోని హనుమాన్ జంక్షన్ వద్ద జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి, దేవస్థాన మాజీ చైర్మన్ సింగారెడ్డి జయచంద్రా ల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చుతూ పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. వేంపల్లి లోని పాపాఘ్ని నది నుంచి ఇసుకను అక్రమంగా తరలించడం వల్ల సమీపంలోని భూములు కోతకు గురవుతున్నాయని, త్రాగునీటి సమస్య అధికమవుతోందని నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతులు మంత్రి సవితకు వినతిపత్రం అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే కడప జిల్లా అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. మంత్రి వెంట పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కన్వీనర్ భాస్కర్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు ఆర్వి రమేష్, సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి , శేషారెడ్డి, ఆదిత్యా రెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వీరభద్ర, మహమ్మద్, వేమకుమార్, జయశంకర్ రెడ్డి , రెడ్డి కిషోర్, వెంకటేష్ , కమటం హరికుమార్ రెడ్డి, గోపాల్, చంటి, ప్రసాద్ రెడ్డి, రమణ, లక్ష్మణ, గుర్రప్ప, రామంజులు రెడ్డి, దక్కా రమేష్, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, గణేష్ నాయక్, రాహుల్, రాజా నాయక్ తదితర టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిస్సింగ్ కేసు నమోదు

ప్రజా భూమి ముద్దనూరు

స్థానిక పోలీస్ స్టేషన్ లో సీఐ దస్తగిరి ఆదేశాలమేరకు మంగళవారం మిస్సింగ్ కేసు నమోదు అయింది. బోదెద్దుల జగదీశ్వర్ రెడ్డి (27) గత కొన్ని రోజుల క్రితం తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు . ఈ కేసును హెడ్ కానిస్టేబుల్ రాంబాబు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆధారిత ఉత్పత్తుల పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం




ప్రజాభూమి పులివెందుల టౌన్

ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల దత్తత గ్రామం అయిన బ్రాహ్మణపల్లిలో ప్రదర్శన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ మార్గదర్శకత్వంలో జరుగుతున్నదని కళాశాల అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల గ్రామ దత్తత కార్యక్రమ చైర్మన్ డాక్టర్ ఎమ్. కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల విద్యార్థులు ఈ సందర్భంగా వివిధ పండ్ల ఉత్పత్తుల నుండి జ్యూస్, స్క్వాష్ తయారీ విధానం, నిల్వ చేసే పద్ధతులు గురించి అవగాహన కార్యక్రమం గ్రామస్థులకు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకిర్ బాషా, బ్రాహ్మణపల్లి గ్రామస్థులు, కళాశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జె ఎన్ టీ యూ వైస్ ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన కల్లూరు శేష మహేశ్వరమ్మ

## శుభాకాంక్షలు తెలిపిన స్నేహిత అమృత హస్తం సేవాసమితి, వైసీపీ విద్యార్థి విభాగం బృందం



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణం లోని జెఎన్టీయూలో ప్రొఫెసర్ గాను, ఎన్ఎస్ఎస్ప్రోగ్రామ్ అధికారిణిగాను విశిష్టసేవలు అందిస్తూ, కళాశాల విద్యార్థుల ప్రయోజన, విద్యాభివృద్ధి కి, ఎన్నో పాఠ్య పుస్తకాలు రచించి యూనివర్సిటీ స్థాయిలో అవార్డు లు సొంతం చేసుకుని వైస్ ప్రిన్సిపల్ గా పదోన్నతి పొందిన కల్లూరు శేష మహేశ్వరమ్మ ను స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందం అధ్యక్షుడు రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ లక్ష్మణ్ రెడ్డి, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు మంగళవారంఆమెను కలసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల భవిష్యత్ ప్రణాళిక లే కాకుండా సామాజిక బాధ్యత గా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం లో సభ్యురాలు గా ఉంటూ సమాజ సేవలో పాలు పంచుకోవడం మాకెంతో గర్వకారణం గా ఉందని వారన్నారు. ఇలాంటి మరెన్నో ఉన్నత పదవులు అందుకోవాలని, తద్వారా ఎంతోమంది పేద విద్యార్థులకు, బడుగు బలహీన వర్గాలకు తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు.

# ఎంపీ అవినాష్ రెడ్డిని సన్మానించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల

కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కి సెంట్రల్ గవర్నమెంట్ ఇంటర్నేషనల్ హైవే రోడ్ వర్కింగ్ కమిటీలో మెంబర్ గా చోటు దక్కింది. మంగళవారం ఆయన నివాసంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి , రాష్ట్ర వైకాపా నూర్ భాషా సంఘం చైర్మన్ రసూల్ , పులివెందుల మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ షమీముల్లా, శ్రీరాములు ,ఫక్రుద్దీన్ లు దుశ్శాలవాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంపీ అవినాష్ రెడ్డికి హైవే రోడ్ల వర్కింగ్ కమిటీ మెంబర్గా ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## అర్బన్ ఎమ్మెల్యే నివాసానికి హోం మంత్రి అనిత

**భారీ గజమాలతో హోం మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎమ్మెల్యే ఇంటి వద్ద విందులో పాల్గొన్న హోం మంత్రి**

ప్రజాభూమి, అనంతపురము



ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత అనంతపురం నగరానికి విచ్చేసిన సందర్భంగా, మంగళవారం స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇంటి వద్దకు ఇచ్చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ సందడి వాతావరణం నెలకొంది. పిటిసి మైదానంలో డిఎస్పీల పాసింగ్ ఔట్ పరేడ్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం హోం మంత్రి నేరుగా అర్బన్ ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి భారీ గజమాలతో హోంమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, శింగనమల ఎమ్మెల్యే శ్రావణి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు ఇతర పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వందలాదిగా అక్కడికి కార్యకర్తలు రావడంతో ఎమ్మెల్యే ఇంటి పరిసరాలు సందడిగా మారాయి. ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబ సభ్యులు ఆమెకి స్వాగతం పలికి విందుకు ఆహ్వానించారు. టీడీపీ నాయకులందరినీ హోం మంత్రి ఆత్మీయంగా పలకరించారు. ఎమ్మెల్యే దగ్గుపాటి సతీమణితో పాటు ఇతర కుటుంబ సభ్యులు హోంమంత్రికి పసుపు, కుంకుమ, చీర అందించారు. తనపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న అనంతపురం అర్బన్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులను ఎప్పటికీ మరువలేనని హోం మంత్రి అనిత అన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఇంటి వద్ద కూడా హోం మంత్రి వెళ్లారు. అనంతరం ఆమె విజయవాడకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పులమతి విద్యార్థికి కాంస్య పథకం.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న నవదీపక్ అనే విద్యార్థికి రాష్ట్రస్థాయిలో నిర్వహించిన పాటల పోటీల్లో కాంస్య పథకం వచ్చినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారావు, పిడి రామాంజనేయులు తెలిపారు. 68వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ వారు గుంటూరు జిల్లా తెనాలిలో ఈనెల రెండవ తేదీ నుండి నాలుగవ తేదీ వరకు వెయిట్ లిఫ్టింగ్ నిర్వహించారు. ఈ పోటీలకు పులమతి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి నవదీపక్ హాజరయ్యారు. ఈ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో నవదీపక్ 102 ప్లస్ విభాగంలో కాంస్య పథకాన్ని సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో కాంస్య పథకం సాధించిన నవదీపక్ ను ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, పిడి రామాంజనేయుల తో పాటు ఉపాధ్యాయులు ,విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు మాట్లాడుతూ, గతంలో కూడా పులమతి పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో పథకాలను సాధించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లు భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే సమయంలో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపుపై పిఈటిల సంఘం హర్షం

ప్రజా భూమి, లేపాక్షి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటాను పెంచడం పట్ల శ్రీ సత్య సాయి జిల్లా పి ఈ టిల సంఘం అధ్యక్షులు శివకుమార్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగాల్లో రెండు శాతం స్పోర్ట్స్ కోటా ఉండేదని దానిని ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మూడు శాతం కు పెంచడం జరిగిందన్నారు. ఈ రిజర్వేషన్ పెంపుతో ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించే అవకాశం ఉందని తెలిపారు. పలువురు విద్యార్థులు క్రీడలను లక్ష్యంగా చేసుకునేందుకు ముఖ్యమంత్రి అవకాశం కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు లక్ష్యాలతో ప్రభుత్వం ఒక నూతన పాలసీని తీసుకురావడం హర్షదాయకమన్నారు. ఒలింపిక్స్, ఏషియన్ గేమ్స్ విజేతలకు ఇచ్చే పారితోషకం కూడా భారీగా పెంచడం సంతోషదాయకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ క్రీడలు నినాదంతో ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసేందుకు అవకాశం ఉందన్నారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ముఖ్యమంత్రి పేర్కొనడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా పీఈటీల సంఘం గౌరవాధ్యక్షులు బి .రామకృష్ణ అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి జి. రామకృష్ణ, సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ ,సురేష్ లు ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంచడం పట్ల ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిగా చంద్రశేఖర్ రెడ్డి

ప్రజా భూమి, లేపాక్షి




శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ఏఐఎస్ఎఫ్ తృతీయ జిల్లా సమావేశాలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శిగా లేపాక్షి మండలానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి రెండవసారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రెండవ పర్యాయం ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఎంపికైన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూనే ఉంటానన్నారు. సమస్యల పరిష్కారంలో విద్యార్థి సంఘ మిత్రులతో కలిసి చేస్తున్న పోరాటాలే తనను రెండవ పర్యాయం ప్రధాన కార్యదర్శిగా చేయడం జరిగిందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం సమస్యల పరిష్కార పోరాటానికి అన్నివేళలా ముందుంటుందని చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి మరింత అధిక నిధులను మంజూరు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అదేవిధంగా ఫీరియంబర్స్మెంట్, వసతి గృహాల్లోని విద్యార్థులకు అవసరమైన వస్తు సామగ్రిని సమకూర్చు కునేందుకు నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తన జీవితకాలం విద్యార్థుల సమస్యల పరిష్కారానికి వెచ్చిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్

**ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, రాష్ట్ర డీజీపీ**

**పాసింగ్ అవుట్ పరేడ్లో ప్రొబేషనరీ డీఎస్పీలకు హోం మంత్రి దిశా నిర్దేశం**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము









అనంతపురములోని పోలీసు శిక్షణ కళాశాల(పిటిసి)లో శిక్షణ పూర్తి చేసుకున్న 12 మంది ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రొబేషనరీ డీఎస్పీలకు దిశానిర్దేశం చేశారు. సమాజంలో శాంతి భద్రతలో నెలకొల్పడం, నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితుల పట్ల సానుభూతి, విధుల్లో నిబద్ధతతో మెలగడం పోలీసుల విధి అని, ఆ దిశగా కృషి చేయాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రొబేషనరీ డీఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, “ప్రొబేషనరీ డిఎస్పీల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ అవకాశాన్ని కల్పించి ఇందులో భాగస్వామ్యం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు. ఇన్ని రోజులు కష్టపడి మీ కలలు, మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి విధుల్లో చేరబోతున్న నూతన డిఎస్పీలందరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. దేశ రక్షణ, రాష్ట్ర ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడటానికి ఈ వృత్తిని ఎంచుకోవడం హర్షణీయం. పోలీసు ఉద్యోగం మిగతా ఉద్యోగాల వంటిది కాదు. ఇందులో మీరు 24/7 విధులలో ఉంటారు. నిజాయితీ, నిష్పక్షపాతం, బాధితులపట్ల సానుభూతి, విధిపట్ల నిబద్ధతలను కలిగి ఉండాలి. పోలీసుశాఖకు అన్ని సౌకర్యాలు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, పోలీసుల గౌరవం పెంచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పించారని హోం మంత్రి వెల్లడించారు. గత ఐదేళ్లలో పోలీసు శాఖ నిర్వీర్యమయ్యిందని, ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ టూల్స్ కు కూడా డబ్బు ఇవ్వలేదని, కనీసం అప్పా(ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ)ను నిర్మించలేని దుస్థితి నెలకొందని, గ్రే హౌండ్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సంపూర్తిగా నిధులు ఇచ్చినప్పటికీ, గత ప్రభుత్వం రూ 9 కోట్లకు యు.సి.సి.(యుటిలైజేషన్ సర్టిఫికెట్) ఇవ్వకపోవడం వల్ల రూ.200 కోట్లు ఆగిపోయి పెండింగ్ లో పడ్డాయని విమర్శించారు. ప్రస్తుతం పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలి. రాష్ట్రంలో ఎక్కడైనా మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు జరిగితే సీఎం చంద్రబాబే ఆయా జిల్లాల ఎస్పీలతో స్వయంగా మాట్లాడి.. అప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తున్నారంటే.. ఈ ప్రభుత్వానికి మహిళలు, చిన్నారుల రక్షణపై ఉన్న చిత్తశుద్ధి అవగతమవుతోందని అన్నారు. గంజాయి మత్తులో, రాజకీయ ముసుగులో ఎంతో మంది నేరాలకు ఒడిగడుతున్నారు. టెక్నాలజీని ఉపయోగించి నేరాల కట్టడి కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది” అని హోం మంత్రి వెల్లడించారు. “కనుక పోలీసు ప్రతిష్ట పెంపొందేలా పని చేయాలి. గౌరవం పెరగాలి. ఇటీవల విజయవాడలో వచ్చిన వరదల్లో కానిస్టేబుల్ నుండీ డీజీపి వరకు రంగంలోకి దిగి బాధిత ప్రజలకు సేవలు అందించడం అమోఘం. నిష్పక్షపాతంగా, నిజాయితీగా పనిచేద్దాం. మహిళలు, చిన్నారుల రక్షణ విషయంలో రాజీపడకండి. బాధ్యతగా వ్యవహరించి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలి “ అని పిలుపునిచ్చారు.

### రాజ్యాంగం, చట్టాలకు అనుగుణంగా పనిచేయండి రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల

“ప్రొబేషనరీ డీఎస్పీలకు ఈరోజు మరుపు రానిది. పాసింగ్ అవుట్ పరేడ్ అనేది ముఖ్యమైన ఘట్టం. శిక్షణ పూర్తీ చేసుకుని సమాజంలోకి అడుగిడుతున్నారు. కానిస్టేబుల్ నుండీ సి.ఐ.ల వరకు మీరు విధులు నిర్వర్తించాల్సి ఉంది. దశల వారీగా నిర్వర్తించే ప్రొబేషనరీ విధుల సందర్భంగా కింది స్థాయి సిబ్బంది నుండీ అధికారుల వరకు ఉన్న సాధక బాధకాలు అవగతమవుతాయి” అని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల పేర్కొన్నారు. “అంతేకాకుండా చట్టాల పట్ల సమగ్ర అవగాహన కల్గుతుంది. నేడు ప్రతిజ్ఞ చేసిన విషయాలలో నిష్పక్షపాతంగా, నిర్భయంగా, రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నామని, సైంటిఫిక్ ఎయిడ్స్ ను వినియోగించి కేసుల దర్యాప్తుల్లో నాణ్యతను పెంచి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నామని ఎక్కడున్నారు. ముఖ్యంగా ప్రజలకు జవాబుదారీతనంగా ఉండటం, చివరి వరకు నిజాయితీగా, అంకితభావంతో పారదర్శకంగా విధులు నిర్వర్తించడం ప్రతీ పోలీసుకు ముఖ్యమని డిజీపీ స్పష్టం చేశారు. అనంతరం శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాల్లో రాణించిన, ప్రతిభ కనపరిచిన, ప్రొబేషనరీ డీఎస్పీలకు రాష్ట్ర హోంశాఖా మంత్రి చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పిటిసి ప్రిన్సిపాల్, ఐజీపి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర పోలీసు శాంతిభద్రతల విభాగం ఐజిపి సి.హెచ్ శ్రీకాంత్, అనంతపురం రేంజ్ డి.ఐ.జి. డాక్టర్ షిమోషి, అనంతపురం ఉమ్మడి జిల్లాల ఎస్పీలు

పి.జగదీష్ (అనంతపురం జిల్లా), వి.రత్న(శ్రీ సత్య సాయి జిల్లా), అనంతపురం ఎం.పి. అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునిత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కాలువ శ్రీనివాస్, జె.సి.అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథ్ రెడ్డి, జడ్పీ ఛేర్మన్ గిరిజమ్మ, అనంతపురం నగర మేయర్ వసీం, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పలువురు సి.ఐ. లు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, ప్రొబేషనరీ డీఎస్పీల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గంలో స్టేషన్లలో సిబ్బంది కొరత తీర్చండి..

**- నూతన వాహనాలు సమకూర్చండి**

**- హోం మంత్రి, డిజిపిలను మర్యాదపూర్వకంగా కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి విజ్ఞప్తి**

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురంలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో నిర్వహించిన ప్రొబేషనరీ డీఎస్పీల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్రహోం మంత్రి వంగలపూడి అనితకు మంగళవారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు పుష్ప గుచ్చం అందించి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సత్కరించారు. అదేవిధంగా పి టి సి గెస్ట్ హౌస్ లో ఉన్న డిజిపి ద్వారకా తిరుమలరావును వారు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై హోం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి తిరుమలరావు దృష్టికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తీసుకెళ్లారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పలు స్టేషన్లో పోలీసు సిబ్బంది లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని హోం మంత్రి, డిజిపి దృష్టికి తీసుకు పోయారు.

అలాగే కొన్ని ఏళ్ళ క్రితం పోలీస్ లకు ఇచ్చిన వాహనాలు కాలం చెల్లి పూర్తిగా దెబ్బతిన్నాయని, అంతేకాకుండా ఆ వాహనాలు ఎక్కడపడితే అక్కడే ఆగిపోతు న్నాయని, అవి పూర్తిగా పాడై పోవడం వల్ల పోలీసులకు ఏమాత్రం ఉపయోగ పడడం లేదనీ హోంమంత్రి, డిజిపి దృష్టికి తీసుకువచ్చారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తికి దేశ విదేశాల నుంచి ఎంతోమంది వివిఐపీలు వీఐపీలు విచ్చేస్తుంటారని, ఇక్కడ పోలీస్ యంత్రాంగం ఎంతో పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు పోలీస్ సిబ్బందితో పాటు నూతన పోలీసు వాహనాలను, జిల్లా ఎస్పీ నూతన కార్యాలయం, ప్రత్యేక పోలీస్ గెస్ట్ హౌస్ ను మంజూరు చేయాలని ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి నియోజకవర్గంలో ఎస్సైలకు, సీఐలు వాడుతున్న వాహనాలు కాలం చెల్లిన వాహనాలు వాడుతున్నారని, ఆ స్థానంలో నూతన వాహనాలు అందించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవాలని హోంమంత్రి అనిత, డిజిపి ద్వారాక తిరుమలరావుకు ప్రత్యేకంగా విన్నవించారు. అలాగే నల్లమాడ, ఆమడగూరు, పుట్టపర్తి, బుక్కపట్నం పోలీస్ స్టేషన్ లకు నూతన భవనాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కొండూరు విద్యార్థులు ఎంపిక

ప్రజా భూమి, లేపాక్షి:



అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, పిడి శివకుమార్లు తెలిపారు. ఎస్ జి ఎఫ్ అండర్ 17 సాఫ్ట్బాల్ పోటీల్లో కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దుర్గాప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అదేవిధంగా అండర్ 14 బాలికల విభాగంలో లలిత విశేష ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. అదేవిధంగా అండర్ 14 విభాగంలో మొదటి స్టాండ్ బైగా పరమేష్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పీడీ శివకుమార్ తెలిపారు. అండర్ 17 బేస్ బాల్ విభాగంలో నౌషాద్ ఎంపికయ్యారు. అండర్ 14 భాగంలో లోహిత్, ప్రభాకర్లు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. నెట్ బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి నాని, 8వ తరగతి విద్యార్థిని నవ్యలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు అశోక్, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, పాఠశాల అభివృద్ధి కమిటీ నాగరాజు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

## గత ప్రభుత్వంలో గ్రామాల్లో గతుకుల రోడ్లు


**–నేడు గ్రామ గ్రామాన సిసి రోడ్లు నిర్మాణం**

**–తెదేపా హయాంలోనే గ్రామాల అభివృద్ధి**

**–గొందిరెడ్డిపల్లి ఎంపీటీసీ జాఫర్**

ప్రజాభూమి, రాప్తాడు

గత వైకాపా ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో గతుకుల రోడ్లు తప్ప అభివృద్ధి శూన్యమని నేడు తెదేపా పార్టీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మాజీ మంత్రి ఎమ్మెల్యే పరిటాల సునీత , తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి , ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని గొందిరెడ్డిపల్లి ఎంపీటీసీ జాఫర్ అన్నారు . మంగళవారం మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి గ్రామంలో 14 లక్షలతో నిర్మిస్తున్న సిసి రహదారులను ఎంపీటీసీ జాఫర్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులు మండలంలో ఇసుక మాఫియా, మట్టి మాఫియా చేసి గొందిరెడ్డిపల్లి కొండకు గుండు కొట్టారని గ్రామాలను అభివృద్ధి చేసిందేమీ లేదని అన్నారు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ప్రవేశపెడుతున్న సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు గతంలో మండలంలో ఏ ఒక్క గ్రామంలో కూడా సిసి రోడ్డు నిర్మించలేదని ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో అన్ని గ్రామాల్లో నియోజకవర్గ వ్యాప్తంగా త్రాగునీటి శుద్ధ జల ఏర్పాటుచేసి ప్రజలకు త్రాగునీరు అందిస్తున్నారని అన్నారు అదేవిధంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్ల నిర్మాణ పనులు అన్ని గ్రామాల్లో పూర్తి కావస్తున్నాయన్నారు . దీపం పథకం 2 కింద ఉచితంగా మహిళలకు గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. స్థానిక సర్పంచ్ సీనయ్య ఆధ్వర్యంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో సచివాలయ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



v Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677